VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

పంచుటి 24 పంచిక 122 | విజయవాడ 7—8—74 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

704496

డీజెల్ ఆయిల్ వినియోగంపై చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

డీజెల్ ఆయిల్ వినియోగంపై దేశ వ్యాప్తంగా పరిమితులు విధిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నేడు లోక్‌సభలో పెట్రోలియం శాఖ సైతం మంత్రి శ్రీ పానాబాక్కా చెప్పారు.

ఇదిలోకం

"ఐదేళ్ళలో వెయ్యి రూపాయ లొస్తుందని కష్టపడి ప్రతి నెలా డబ్బు కూడబెడ్తున్నానండి."

"ఐదేళ్ళ తరువాత అది ఒక జత బట్టలు కొనుక్కోడానికి పనికొస్తుంది లెండి."

'డీప్‌కట్' కంట్రాక్టుల్లో రేట్ల కుంభకోణాలు

శాసనసభ కమిటీచే దర్యాప్తుకు డిమాండ్: ముఖ్యమంత్రి తిరస్కృతి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 6

పొరపాటు ప్రణాళికలవల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పని నష్టపడిందని, అందుతే వాటిపై విచారణ జరపడం వుపయోగం వుండబోదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అభిప్రాయపడ్డారు.

సాగర్ ఎడమ కాలువలోని వెంకటాయపాలెం డీప్‌కట్ విషయమై వచ్చిన ప్రశ్నను పురస్కరించుకొని దాదాపు 3గం విముషాలపాటు చర్చ జరిగింది.

శ్రీ శ్రీనివాసులరెడ్డి ప్రశ్నకు ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సమాధానమిస్తూ ఈ డీప్‌కట్ విషయంలో తక్కువ టెండరు ఆమోదించండిందని, అయితే అది అందనా వ్యయంకన్నా 17.76 శాతం హెచ్చు అని చెప్పాడు. ఆసోసియేటెడ్ కాంట్రాక్టర్లు 45 శాతం పని పూర్తిచేసిన తరువాత రేట్ల సవరింపు కోరారని, ప్రస్తుతం ఆ విషయం ఎరీనాలో వున్నదన్నాడు. విదులు తక్కువ కావడంవలన ప్రభుత్వం అనవసరమైన డబ్బు కోటాయించలేకపోయిందని. పరిణామంగా కాంట్రాక్టర్లు నిర్ణీత కాలంలో పనిపూర్తి చేయలేకపోయారని ఆయన అన్నారు. కాంట్రాక్టు రేటు మనూ శాతం పెంచాలని కాంట్రాక్టర్లు కోరినపని విలువను చేశారని, వారి చేత పని చేయించే అధికారం ప్రభుత్వానికి వుందా? అన్న విషయం పరిశీలనలో వున్నదని, త్వరలో నిర్ణయం తీసుకోబడుతుందన్నాడు.

శ్రీయుతులు యం. నాగిరెడ్డి, ఎ. శ్రీరాములు, ప్రకాశంబుల్లెడ్డి అమరిందర ప్రశ్నలకు జవాబుగా మంత్రి పై విషయాలు చెప్పాడు.

శ్రీ వంకా సత్యనారాయణ అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ. డి. సుబ్బరామిరెడ్డి అండ్ కంపెనీ, రావ్ అండ్ రావ్ కంపెనీ, ఎత్తైద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, పి. జి. రామయ్య అండ్ కంపెనీ అసోసియేటెడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ డి. రామకృష్ణారెడ్డి అండ్ కంపెనీ పెండర్లు దాఖలుచేశాయని, వారి రేట్లు అందనా వ్యయంకన్నా 17.76 శాతం మండి 100 శాతం వరకు హెచ్చుగా వున్నాయని అందువల్ల 17.76 శాతం హెచ్చుగా వున్న పెండరు ఆమోదించామని శ్రీ నాయుడు చెప్పాడు. వారు ఇండియన్ అవునో కాదో తనకు తెలియదన్నాడు.

శ్రీయుతులు సుబ్బరామి రెడ్డి, రామచంద్రారెడ్డి స్వయాన పోదరులని మిగతా కంపెనీలవాళ్ళు వాళ్ళ బంధువులని

[మిగతా 3 వ పేజీలో]



విజయవాడ సిటీబస్ రూట్లు జాతీయకరణకు ఆర్. టి. సి. నిర్ణయిస్తే ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు— బండిముందు గుర్రం వెనకనా?

శాసనసభనుండి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

ఒకేసారి 4 బిల్లులు ప్రతిపాదనకు నిరసనగా

హైదరాబాద్, ఆగస్టు 6

ప్రభుత్వం ఒకేసారి నాలుగు బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు అర్థాంతరం లెచ్చిలో వాకౌట్ చేస్తున్నప్పటికీ, నేడు శాసనసభలో డిప్యూటీ స్పీకర్ అనుమతివ్వడంచేత పెద్ద సెలార్టిలో వున్న అధికారవర్గం గుండ్ గోకం వర్య బిల్లును ఆమోదించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రపరియా) ఇరిగేషన్ వర్క్సు (నిర్బంధ పీట సెస్సు) సవరణబిల్లును సభ ఆమోదించిన తర్వాత మంత్రి శ్రీ మందరి వెంకట కృష్ణారావు ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్టేట్లనుగడ్డుపన్నులనాటివి రైత్వారీ భూములకు మార్చే 1973 సవరణ తుట్టంస్తానే 1974 ఆంధ్రప్రదేశ్ రిసాట్లింగ్ అండ్ రిసీలింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి ప్రభుత్వం నాలుగు బిల్లులను ఒకేసారి ప్రవేశపెట్టడం కలగాపులగం అవుతుందనగా మందివర్తి కాదని, ఒక్కొక్క బిల్లుని మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పి నిరసనను సభనుండి వాకౌట్ చేశారు.

శ్రీ చీకటి విశ్వనాథనాయుడు (ఎ. సి. పి. డి.) శ్రీ సి. ఎ. కె. రావు (ఇండి) లు కూడా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం (ఇండి)కు మరొక పాయింట్ ఆఫ్ ఆర్డరును లేవనెత్తి సవరణలను ప్రతిపాదించడానికి సమయం మాకివ్వలేదు. ఆ సమయాన్ని మాకు ఇవ్వండి బిలను ప్రతిపాదించి ఆమోదించుకోండి అని అన్నాడు.

ముఖ్యమంత్రి. ట్లాజ్ రెండు తప్పనిసరి తెలుస్తుంది. సవరణలు ప్రతిపాదించడమ్మ. శ్రీకృష్ణ మీద నిరసనలుండి. ఇది. అనుబంధంగా ప్రవేశపెట్టినదిల్లో లేక అనుబంధిల్లో స్పష్టంచేయండి.

శ్రీ యం. నాగిరెడ్డి (కమ్యూనిస్టు) అలాగ తేలనుబంధ బిల్లుకి సవరణలు పెట్టాలి బిలును వదలిపెట్టి అనుబంధ బిల్లుకు సవ

[మిగతా 3 వ పేజీలో]

వ్యాగన్ రిపేరింగ్ వర్క్‌షాప్

హైదరాబాద్, ఆగస్టు 6

ప్రాజెక్టు ఎస్టిమేట్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే విజయవాడవద్ద వ్యాగన్ రిపేరింగ్ వర్క్‌షాపు పని ప్రారంభించబడుతుందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ పి.హెచ్. వెంకట్రావు నేడు శాసన సభలో తెలియ జేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రాథమిక వర్క్ అన్ని తీసుకోబడ్డాయని, రైల్వే పైడింగ్‌లు, క్వార్టర్లకు నిర్మాణానికి ప్రభుత్వం 27 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు 284 హెక్టార్ల భూమి స్వీకరించబడిందని, రు. 18 కోట్లు అందనా వేయబడినదని పేర్కొన్నారు.

వ్యాగన్ అనంతరం రోజుకు తుల పట్టుషాప్ 45 వ్యాగన్లు రిపేరు చేయగలదన్నాడు.

భారత-సోవియట్ ఒప్పందం వార్షికోత్సవాలు

మాస్కో, ఆగస్టు 6

భారత-సోవియట్ స్నేహ, సహకార ఒప్పందం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా సోవియట్ యూనియన్‌లో స్నేహ మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు టాస్ తెలుపుకొంది దాంతో భాగంగా మాస్కో, యితర పట్టణాలలో సభలు, సమావేశాలు, గోష్ఠులు, ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినట్లు ఆవార్త పేర్కొన్నది.

జెట్టి నామినేషన్ పత్రాలు దాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. వి. జెట్టి తరపున నామినేషన్ పత్రాలు నేడు దాఖలు చేయబడ్డాయి.

ప్రతిపాదకులలో ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆర్థికమంత్రి, హోంమంత్రి తదితరులున్నారు.

నామినేషన్ పత్రాలను కాంగ్రెసు అధ్యక్షుడు దాసశర్మ రిటర్నింగ్ ఆఫీసరి శ్రీ ఎస్. యల్. షకర్ ముందు దాఖలు చేశారు.

స్క్రూటినీ 10వ తేదీ. ఉపసంహరణకు గడువు 12వ తేదీ, ఎన్నిక 27వ తేదీ జరుగుతుంది.

ప్రతిపక్షాల అభ్యర్థిగా శ్రీ హరో

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఉపరాష్ట్రపతి పదవికి కొన్ని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థిగా జార్జిఫర్నాండీస్ నాయకులు శ్రీ యస్. ఇ హరో పోటీ చేస్తాడు. శ్రీ హరో బీహారు నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు.

అత్యవసరంగా ఏర్పాటుచేయబడిన పత్రికా విలేకరుల సమావేశంలో సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ మధు దండావతే పై విషయాన్ని తెలియజేశారు.

శ్రీ హరో నేడు ప్రతిపాదించిన పార్టీలలో బూర్జువాపార్టీ, సంస్థ కాంగ్రెసు, జనసంఘ్ యస్. యస్. ఏ, స్వతంత్ర, ఆర్. యస్. ఏ, డి. కె. డి, ప్రజాసోషలిస్టు పార్టీ, జార్ఖండ్ పార్టీలు వున్నాయి.

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 6

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం రేపటి (గురువారం) ఇక్కడ జరుగుతుందని కార్యదర్శి శ్రీతమ్మారెడ్డి సత్యనారాయణ నేడు ప్రకటించారు.

సైప్రస్‌లో చెదురు మదురుగా కాల్పులు

నికోసియా, ఆగస్టు 6

సైప్రస్‌లో పరిస్థితులు ప్రశాంతంగానే వున్నాయని అక్కడ కాల్పుల విరమణ పరిహద్దులను నెలకొల్పేందుకై విమానాలపై గస్తీతిరుగుతున్న గ్రీక్, టర్కీ, బ్రిటన్, ఐరాస సైనికాధికారులు నేడు తెలియజేశారు.

ఇంతవరకు సైప్రస్‌లో కాల్పులుజరిగినట్లు ఎట్టి రిపోర్టులు రాలేదని ఐరాస ప్రతినిధి యిక్కడ తెలిపాడు.

నికోసియాలో నిన్నటి రాత్రి చెదురుమదురుగా కాల్పులు జరిగాయనీ, నేడు తరలు లిపిశోధనలు, కారవాన్‌లోను కాల్పులు జరిగినట్లు తెలిపారు.

నాలుగు రోజుల క్రితం చేసిన ప్రయత్నంలో భాగంగా, సైప్రస్‌లోని గ్రీక్ సైనిక దళాలకుటర్కిదళాలకుమధ్య కాల్పుల విరమణ పరిహద్దులఏర్పాటుకు, సైన్యాధికారులు ఏర్పాటుకై నేటి ఉదయం హెలికాప్టర్ల పైన సైప్రస్ తూర్పు ప్రాంతంలో సైనిక అధికారులు పర్యటించిన తర్వాత సమావేశమైనట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

సైప్రస్ పరిస్థితులపై వివిధ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలు తెలుసుకోడానికి ఐరాస సైన్యాధిపతి, ప్రత్యేక ప్రతినిధి సైప్రస్ రాజ్యాధిక ఉపాధ్యక్షుడి కలుసుకుని చర్చలు జరిపినట్లుకూడా తెలియజేశారు.

ఇటీవలి పోరాట విరమణపై సంతకాలు పెట్టిన జులై 30 వ తేదీ నాటి పరిస్థితికి అనుగుణంగా టర్కీ దళాలు వెనక్కు వెళ్ళాలని గ్రీక్ సైనికాధికారులు కోరడంలో చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది.

సైప్రస్ దక్షిణ ప్రాంతంలో నేలపొగా వున్న టర్కీ ప్రజలను గ్రీక్ ప్రభుత్వం మండే రక్షణకు పాటికడీర్ అనుబంధపరచవలసిందిగా టర్కీ ప్రతినిధులు కోరుతున్నారు.

టర్కీ సైన్యాలు సైప్రస్‌లో హత్యలు, మానభంగాలు, గృహదహనాలు జరిపాయని సైప్రస్ అధ్యక్షుడు గ్లాఫ్‌కాస్ క్లిరిడిస్ చేసిన ఆరోపణలను టర్కీ అధికారి త్రోసిపుచ్చారు.

మకారియోస్ ప్రకటన

సైప్రస్, గ్రీస్, టర్కీ ప్రజల ప్రయోజనాలతో ఎటి సంబంధంలేని అమెరికా సైప్రస్ భద్రతలో ఒక విధమైన పాత్ర నిర్వహిస్తోందని సైప్రస్ మాజీ అధ్యక్షుడు అర్చిబిషప్ మకారియోస్ చెప్పినట్లు టాస్ తెలియజేసింది.

తన భవిష్యత్తును గురించి అమెరికా

[మిగతా 3 వ పేజీలో

గురుబక్స్ సింగ్ నియామకం

కేంద్ర యూనివర్శిటీ ఏర్పాట్లు పర్యవేక్షణకు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

హైదరాబాద్‌లో కేంద్ర యూనివర్శిటీ ఏర్పాటును పర్యవేక్షించుటకు ప్రత్యేక అధికారిగా బెనారస్ హిందూ యూనివర్శిటీకి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొ॥ గురుబక్స్‌సింగ్‌ను నియమించినట్లు నేడు లోక్‌సభలో విద్యాశాఖ మంత్రి శ్రీ సూరజ్ హసన్ తెలియజేశారు.

హైదరాబాద్‌లో కేంద్ర యూనివర్శిటీ ఏర్పాటుకు బిలును ప్రవేశపెడుతూ నివాసార్థతల కారణంగా హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్శిటీలో ప్రవేశం అభిలషించే వారికి ఈ యూనివర్శిటీ ఏర్పాటు ప్రధానంగా సహాయపడుతుందని తెల్పాడు.

17మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

మహారాష్ట్ర శాసనసభ వాయిదా

బొంబాయి, ఆగస్టు 6

మహారాష్ట్ర శాసనసభ కార్యకలాపాలకు అభ్యంతరం కలగజేస్తూ, స్పీకరు కార్యకలాపాలకు వరుసగా అడ్డంకులు తున్నందుకు ప్రతిపక్షానికి చెందిన 17 గురు శాసన సభ్యులను ఆగస్టు 12 వ తేదీ సోమవారం వరకూ స్పీకరు సస్పెండు చేశారు.

తరువాత సభను వాయిదా వేశారు.

18 మంది శాసనమండలి సభ్యుల సస్పెన్షన్

మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష సభ్యులను 18 మందిని నేడు కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ వి. ఎస్ పాగే సోమవారం వరకు సస్పెండ్ చేశారు.

సభా కార్యక్రమాలకు తీవ్రంగా అడ్డు తగులుతున్నారని వారిని సస్పెండ్ చేశారు.

సస్పెండు చేసిన అనంతరం శ్రీ పాగే సభనుకూడా రేపటికి వాయిదా వేశారు. సభ ప్రారంభమైన 9 నిముషాలకే వాయిదా పడింది.

ధరల సరీకరణ సాధ్యంకాదట

న్యూఢిల్లీ, ఆగస్టు 6

పరిపాలనా ప్రయోజనాల దృష్ట్యా, ఆర్థిక అవసరాల దృష్ట్యా పూర్తిగా ధరల సరీకరణకుదరదు సాధ్యం కాదని, వాంఛనీయం కూడా కాదనే ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో అన్నారు. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. కె. రావు ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ధరల పెరుగుదలను అరువు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

ఉత్పత్తుల విలువలో కొనసాగుతున్న మార్పులు, వివిధ వస్తువుల అవసరాలలో విస్మయమైన స్థాయిలు లాంటి అనేక కారణాల వల్ల ధరల సరీకరణ సాధ్యంకాదని మంత్రి చెప్పారు.

గుత్తపెట్టుబడిదార్లకే దక్కిన జాతీయబ్యాంకులరుణాలు

రాజ్యసభలో శ్రీ చావన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

జాతీయం చేయబడిన 14 బ్యాంకులు యిచ్చిన అప్పులు చిన్నతరహా పరిశ్రమలకిచ్చిన అప్పులలో పోల్చినట్లయితే ఐదు గుత్తపెట్టుబడులకు అత్యధికభాగం అందినమాట వాస్తవమేనని అర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ఒప్పుకున్నాడు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యూపేష్‌గుప్తా తదితరులకు మంత్రి సమాధానమిస్తూ చిన్నతరహా పరిశ్రమలకు జాతీయం చేయబడిన బ్యాంకుల రుణాలు పెంచేందుకు అవకాశముందన్నారు. ఈ విషయమై బ్యాంకులు తాము నిర్దిష్టమైన సూచనలు యిస్తానని మంత్రి హామీ యిచ్చాడు.

శ్రీ ఎస్. జి. గోరే ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రధాన్యత్వాన్ని పరోక్షక వర్గంగా కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా పెద్ద బ్యాంకులను కోరామన్నాడు.

1973 జూన్ 29 నాటికి ఐదు గుత్తపెట్టుబడులకు చెందిన 391 కంపెనీలకు జాతీయం చేయబడిన బ్యాంకులనుండి రు. 186.10 కోట్లు యిచ్చినట్లు శ్రీ చవాన్ శ్రీ ఎస్. పి. చౌరాసికి చెప్పాడు. 1969 జులై 18 నాటికి యీ కంపెనీలకిచ్చిన మొత్తం రు. 157.25 కోట్లు.

1973 జూన్ 29 నాటికి చిన్న తరహా పరిశ్రమలకు చెందిన 10.82 లక్షల యూనిట్లను జాతీయం చేయబడినబ్యాంకుల నుండి

[మిగతా 2 వ పేజీలో]

కేరళకు కేంద్రంచే కోటి రూపాయలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

కేరళ రాష్ట్రంలో వరదలకు గురైన ప్రాంతాలలో తక్షణ సహాయ కార్యక్రమాలు ప్రారంభించే నిమిత్తం రాష్ట్రానికి కోటి రూపాయల సహాయం అందజేయటానికి కేంద్ర ఆర్థికమంత్రి అంగీకరించాడని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ పత్రికా విలేకరులకు తెలియజేశాడు

సహాయక కార్యక్రమం ప్రారంభించటానికి తక్షణం కనీసం రు. 3 కోట్లు అవసరమని ఆయన అన్నారు.

సోమవారం నాడు శ్రీ అచ్యుతమేనన్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని పరిస్థితి తీవ్రతను వివరించి సత్వర సహాయాన్ని అందచేయాలని కోరాడు.

వాణిజ్యపంటలపై ప్రత్యేక సెస్సు

శాసనసభలో బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 6

ఈ సంవత్సరం జులై 1 నుండి వాణిజ్య పంటలపై ప్రత్యేక సెస్సు విధించడానికి వుద్దేశించబడిన బిల్లును విద్యామంత్రి శ్రీ యం. వి కృష్ణారావు నేడు శాసనసభలో ప్రతిపాదించాడు.

బిల్లు ప్రతిపాదనకు వ్యతిరేకంగా శ్రీ సి. వి. కె. రావు అభ్యంతరం తెలిపాడు. దానిపై జరిగిన డిబేటింగ్‌లో బిల్లు ప్రతిపాదనకు వ్యతిరేకంగా శ్రీరావుశాఖాలు కమ్యూనిస్టు, సూర్యిస్టు, పీపుల్స్ డెమొక్రాటు పీటు చేశారు. 8గం 1 నిముషాలపాటు సభ అభ్యంతరాన్ని త్రోసిపుచ్చింది.

తెనాకు, ఆవాలు, నారింజ, నిమ్మ, బత్తాయి, ద్రాక్ష, మామిడి, తమలపాకు, పొగాకు, పసుపు తోటలు, ప్రత్తి, జనుము, పండుపై భూమిశిస్తు పై 100 శాతం సెస్సువిధించడానికి ఈ బిల్లు అధికారమిస్తుంది.

ఈ క్రిందివాటిపై 50 శాతం సెస్సు విధించబడుతుంది. జీడిపప్పు, అంగూరా దుంపలు, చిలకడదుంపలు, ఉల్లిగడ్డలు, అల్లం, యితర కూరగాయలు పేరుకపు, కొబ్బరి, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు పువ్వు, యితర మంచి నూనె గింజలు, ఆముదం మొదలైన యితర నూనె గింజలు, మిరప, ఉల్లిపాయ ధనియాలు మొదలైనవి.

ఒక హెక్టారన్నా మించిన విస్తీర్ణంలో పొగాకు అయినపందటపై మాత్రమే ఈ సెస్సు విధించబడుతుంది. రు. 10 భూమిశిస్తు మించకుండా వుండే పట్టాదార్లకు ఈ సెస్సు మినహాయింపు వుంటుంది.

ఐదవ ప్రణాళికలో అదనపు వనర్ల సమీకరణ అవసరాల దృష్ట్యా ఈ తర్కం తీసుకోవటం జరిగిందని మంత్రి చెప్పారు.

వాటర్‌గేట్ కుంభకోణంలో తనపాత్రపై నిక్సన్ అంగీకారం

వాషింగ్టన్, ఆగస్టు 6

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన విషయాలు ప్రారంభం నుండి తనకు తెలుసునని, ఆ సమస్యపై ఫెడరల్ బ్యూరో పరిశీలన జరపకుండా అడ్డుకోవడానికి ఒక పథకానికి తాను అంగీకారం తెలియజేసినట్లు విన్నదాత్రి అధ్యక్షుడు నిక్సన్, అభిశంసన సమస్యపై తర్జనభర్జనలు జరుగుతున్న సందర్భంగా బయటపెట్టాడు.

ఆ పనూదూనాన్ని పార్టమెంటు కొనసాగిస్తున్నదర్యాపు సందర్భంగాను, యిదే సమస్యపై తన తరఫున వాదిస్తున్న ప్రధాన న్యాయవాదికి తెలియజేయకుండా తెలిపినట్లు పట్టుబడ్డాడు నిక్సన్ అంగీకరించాడు.

నిక్సన్ పై విషయాలను బయట పెట్టడంతో, నిక్సన్ లాయరూ చెయ్యవలసిందిగా తిరస్కరించేస్తున్న సెనట్‌లోను, ప్రతినిధుల సభలోను అయన తరఫున వని చేస్తున్న వాషింగ్టన్‌లోని అనేక మంది ముఖ్య న్యాయవాదులలో విచ్ఛేదాలు తలెత్తాయి.

ఖరారు సవరణ అనుకూలంగా మార్పు

గత నెలలో నిక్సన్ అభిశంసనకు వ్యతిరేకంగా జుడిషియరీ కమిటీలో ఓటు చేసిన 10 మంది రిపబ్లికన్లలోను ఏడుగురు తాము యిప్పుడు నిక్సన్ అభిశంసనకే అనుకూలంగావున్నట్లు తెలియజేసి, ఇంతవరకు అనుసరించిన తమ వైఖరిని మార్చుకున్నారు.

అభిశంసింపబడనున్న చేరాలు ఏమీ నిక్సన్ చెయ్యలేదని తాను దాచిస్తున్నట్లు లోగడ చేసిన ప్రకటనలపంటిని యీరమ్మంది తిరిగి చెయ్యనని, యింతవరకు నిక్సన్‌ను బలపరచలేదని

[మిగతా 2 వ పేజీలో]

మధ్యప్రదేశ్ రైతుకు 'కృషి పండిట్'

న్యూఢిల్లీ, ఆగస్టు 6

1973-74 సంవత్సరంలో హెక్టారుకు 14000 కిలోగ్రాముల గోధుమ పండించిన మధ్యప్రదేశ్ బిలాస్‌పూర్ జిల్లా లాల్వాడి గ్రామ రైతు శ్రీ సాహెబ్‌లాల్ రికార్డుస్థాపించాడు

ఆది అతనికి అభినందన పండిత పోటీకా రూ. 3000 నగదు బహుమతితో పాటు "కృషిపండిట్" సర్టిఫికెట్ పొందించి పెట్టింది.

తప్పిపోయిన పేదవాడి పరమాత్మ

(కీ॥ శే॥ దేవభక్తుని పరమాత్మ)

3—8—74 శనివారం రాత్రి సుమారు 8-30 లకు మమ్ములను, అందరి మిత్రులందరినీ దుఃఖసాగరమునుండి దివంగతులైనారు.

12—8—74 సోమవారం పెద్ద కర్మ జరుపబడును.

ఇట్లు

దేవభక్తుని వెంకటేశ్వరరావు (తండ్రి),
" మద్దిలాలు (సమీపబంధువు),
" నరసింహారావు (" ").

కాకినాడ,
5-8-74.

విశాలాంధ్ర

1974 ఆగస్టు 7 బుధవారం

విజయవాడ సిటీబస్‌రూట్లు

రాష్ట్రంలో రెండవ పెద్ద నగరం, తర్వాత అయిన వాణిజ్య కేంద్రం విజయవాడలో బస్ సర్వీసులను జాతీయం చేయాలన్న ప్రజా కాంక్షను ఇప్పటికీ దశాబ్దకాలంగా ప్రభుత్వం తిరస్కరించుకుంటూ వచ్చింది.

తగినన్ని బస్‌లు లేక విజయవాడ పౌరులు నానాఅవస్థలు పడుతుండటమే గాక, ట్రాఫిక్ రూల్సును పాటించని ప్రైవేట్ సిటీబస్ రవాణా అరాచకత్వానికి రోజూ ఒకరో యిద్దరో బలియై పోవటం నిత్యకృత్యమై పోయింది.

కృష్ణాజిల్లాలోబస్ రవాణాసంజాతీయంచేసి విజయవాడలో బస్ రూట్లను స్వాధీనం చేసుకోక పోవడానికి కాంగ్రెస్‌పార్టీ స్వార్థ రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికల విధుల నేకరణ వగైరాలే కారణమన్న విషయం బహిరంగ రహస్యం.

విజయవాడ సిటీబస్‌లను జాతీయం చేయడానికి అన్ని నిర్ణయాలుచేసి, అన్ని సన్నాహాలు జరిపి సుమారు 50 కొత్త బస్‌లను హైదరాబాద్‌నుండి విజయవాడ షెడ్‌లకు తరలించి, ఆఖరు నిముషంలో 1967 ఎన్నికల ముందు అకస్మికంగా వాయిదా వేసిన ఉదంతం అధికారంలో ఉన్న యిప్పటి మంత్రులు మరిచి పోయినట్లు నటించినా విజయవాడ పౌరులూ, రాష్ట్ర ప్రజలూ మరిచిపోలేదు.

ఈ ఉదంతాన్ని ప్రస్తుత రవాణామంత్రి కాదనగలరా? 1967 తరువాత కూడా విజయవాడ బస్ రవాణాజాతీయకరణ కోసం తీవ్ర ప్రజాందోళన జరిగిన విషయం, యించుమించు అన్నీ సంసిద్ధంచేసి 1972 లో మళ్ళీ వాయిదా వేయబడిన విషయం నిజం కాదా?

విజయవాడ సిటిబస్‌ల జాతీయకరణను ఈ విధంగా గత దశాబ్దకాలంగా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ "ఆర్. టి. సి. నిర్ణయిస్తే ప్రభుత్వానికి అభ్యంతరం ఉండదని" మన మంత్రివర్యులు యిప్పుడు చెబుతున్న సమాధానం విని రాష్ట్ర ప్రజలు విచారించాలో, సంతోషించాలో తెలియకుండా ఉంది.

ఇప్పుడు ఆర్. టి. సి.ని అడ్డం పెట్టుకొని విజయవాడ సిటీ బస్‌ల జాతీయకరణను ఇంకా వాయిదా వేయజూడటం హాస్యాస్పదమే కాదు, ప్రజలను మభ్యపుచ్చడం తప్ప వేరు కాదు.

అధికారపార్టీవారు ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే విజయవాడ సిటీబస్ సర్వీసు ఏనాడో జాతీయం అయిఉండేది.

విజయవాడ ప్రైవేటు సిటీబస్‌ల ఏరివిహారం ముందు రోజూ ఎవరి 'వంతు' వస్తుందోనని అరచేతి ప్రాణాలు పట్టుకొని ప్రజలు భీతితో బ్రతుకు వలసిన దుస్థితి తప్పేది.

విజయవాడ సిటీబస్ సర్వీసును తక్షణం స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం నిర్ణయంచేసి ఆర్. టి.సి.ని ఆదేశించాలి, అమలు జరిపించాలి. ఏదో ఒక విధంగా తప్పించుకోడానికి కార్పొరేషన్‌ను ప్రభుత్వ నిర్ణయాలకు అతీతమైన సంస్థగా యిపుడు చిత్రించ బూనటం వ్యర్థ ప్రయత్నం.

కంపెనీల విరాళాలపై నిషేధం తొలగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు యివ్వడంపై నిషేధం తొలగించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని వ్యాయ, కంపెనీల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభలో చెప్పారు.

కంపెనీల సవరణబిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ యీ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పటం మినహా తాను ప్రస్తుతానేమీ చెప్పలేనన్నారు.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు యివ్వడంపై నిషేధించే ప్రతిపాదనను కొంత గిందాలని కన్న వదదర్శనంగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ యస్. వి. కె. పాట్నీ కోరారు.

మేనేజ్‌మెంట్‌లోను, శాఖల నిర్వహణలోను కార్మికులకు భాగస్వామ్యం కల్పించే ప్రతిపాదన బిల్లులో లేకపోవటంపట్ల సభ్యులు చెయ్యిచిదారు.

కంపెనీ శాఖలో కొన్ని మార్పులను కూడా తెచ్చేందుకు యీ బిల్లు ఉద్దేశించబడిందని శ్రీ గోఖలే అన్నారు. కొత్తగా నమోదైన కొన్ని ఆధికారాలు కొనగంటి కలపటానికి యీ బిల్లు ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. ఇలా చేయటం ద్వారా ప్రభుత్వ పనులపై పెరిగిన అధికారాలు దుర్వినియోగం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల తాను సభకు సమర్పించిన సవరణలు ఆమోదించాలని, సభ సాధ్యమైనంత త్వరగా యీ తర్వాత కీలు కొన్నిటిని న్యాయశాఖమంత్రి తేల్చాలని, అన్నారు.

రాజమండ్రిలో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్సు

రాజమండ్రి, ఆగస్టు 6

రాజమండ్రి మిత్రమండలిలో ఆగస్టు 12, 13, 14 తేదీల్లో ఓపెన్ గోల్డు మెడల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంటు జరుగనున్నది.

ఎంట్రీలు కలవటానికి ఆఖరు తారీఖు 10 వ తేదీ. వివరాలకు మిత్రమండలి కార్యదర్శి, రాజమండ్రి-1 కు వ్రాయగలరు.

అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన జరపండి

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం పిలుపు

విజయవాడ, ఆగస్టు 6

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ విస్తృత సమావేశం ఆగస్టు 4 న విజయవాడ జిల్లాకార్యాలయంలో శ్రీ కారు మూరి దేవకుమారరావు అధ్యక్షతన జరిగింది.

ముందుగా అమరులైన పుచ్చలపల్లి సుందరయ్యగారికి కార్యవర్గం జోహార్లు అర్పించింది. రాష్ట్ర ఆహార కమిటీ జాతీయోద్యమంలోనిది, అటు తెలంగాణ ఆంధ్రదేశాలలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో మార్గదర్శకం, యీ 40 సంవత్సరాల కాలంలో వారు చేసిన ప్రజాసేవను సమావేశం పొగడ్తూ ఉండింది. వారి జీవితాదర్శానికి పూనుకోవాలని సభ తీర్మానించింది.

ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాన్ని అవలంబిస్తూ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించటానికి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడం ఒక్కటే యీ దుస్థితినుండి బయటపడటానికి మార్గం. అందుకు ప్రాతిపదికగా జిల్లా అంతటా ఆగస్టు 15 ఆదివారం అధిక ధరలను వ్యతిరేకిస్తూ వాడవాడలా గ్రామ గ్రామాన పేదలకు సరఫరా చేయవలసిన ధరలకు తిరిగి సరఫరా చేయాలని డిమాండు చేస్తూ ప్రదర్శనలు జరపవలసిందిగా జిల్లాలోని కార్యకర్తలందరికీ కార్యవర్గం ఆదేశిస్తోంది. నిజమైన ప్రజలందరూ యీ ప్రదర్శనలలో పాల్గొని ప్రదర్శనలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తోంది.

పెద్దాపురం చేనేత సంఘ ఎన్నికలు

పెద్దాపురం, ఆగస్టు 3

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం చేనేత సహకార సంఘ ఎన్నికలు ఆదివారం జరిగాయి. శ్రీ మరిపట్టి వీరభద్రుడు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

సబ్సిడీలర్‌షాపుపై పోలీసుల దాడి

పొలూరు, ఆగస్టు 3

శ్రీ వనమర్తి వెంకటరత్నం దొంగ బియ్యాపారి పొలంపై ఈ నెల 1వ తేదీన పోలీసులు దాడి జరిపి స్టాకు రికార్డులు సీజు చేశారు.

ఎస్సెస్ సుండ కలదనీ మండి సబ్సిడీ సరుకులు కాలేదని డీలర్ అంటున్నాడు.

అయితే తూర్పు సబ్సిడీ డీలర్ మార్కెట్లు ధరలకు విపరీతంగా అమ్ముకొంటున్నాయి.

వచ్చిన సరకును దొంగచాటుగా ఒక ప్రాంతానికి తరలిస్తున్నట్లు ప్రజలు అనుకొంటున్నారు.

పాంపులు, తవర్లు కొరత

పట్టణంలో పోస్టాఫీసులో స్టాంపులు కవర్లు, కార్డులు కొరత తీవ్రంగా ఉంది.

ఆఫీసులో మాత్రం సిబ్బందికి మరి పెట్టి దొరుకుతున్నాయి.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పోస్టుమాస్టరును కలుసుకొని విచారించగా పై అధికారి నుండి విషయం స్పష్టంగా అర్థం కలేదని తెల్పారు.

శ్రీ కృష్ణమూర్తికి పిహెచ్.డి.

బొంబాయిలో పెరుతున్న సందర్భంగా

బాంబే, ఆగస్టు 6

బార్ యాక్టర్ సర్టిఫికేట్ అందుకున్న సిద్ధహస్తులు శ్రీ మంచి కృష్ణమూర్తి (బాపట్ల నివాసి) బొంబాయిలో ప్రముఖ న్యాయవాది మరియు సమాజసేవకుడుగా పేరుపొందిన శ్రీ మంచి సత్యనారాయణ గారి కుమారుడు. ఆయన పిహెచ్.డి. పట్టాను ఇటీవల అందుకున్నారు.

తిరుపతిలో యోగ, ఆయుర్వేద పరిశోధన కేంద్రం

తిరుపతి, ఆగస్టు 6

యోగ, ఆయుర్వేదం, నిసర్గం, వేదాలపై పరిశోధనలు నిర్వహించేందుకు తిరుపతి దేవస్థానం ఒక యోగ కేంద్రాన్ని నిర్వహించ సంకల్పించినట్లు దేవస్థాన ధర్మకర్తల సంఘ అధ్యక్షులు శ్రీ వరిగాల అన్నారావు మొన్న పత్రికావారికి తెలియచేశారు.

ఇందుకై జూలై 30 తేదీన తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, పాల్గొంటున్నట్లు దాని పెట్టారు. శ్రీ అన్నారావు ప్రత్యేకులు తమ ఇంటికొండ పైన నారాయణగిరి అనే మిట్ట ప్రదేశాన్ని నిర్ధారణ చేసారు.

ఈ కేంద్ర నిర్వహణకు రు. 3 కోట్లు అవుతుందని శ్రీ అన్నారావు పత్రికా వారికి తెలిపారు.

ఈ కేంద్రమున విదేశీయులు వైతం పాల్గొంటారని, ఇది అంతర్జాతీయ యోగ కేంద్రంగా పరిగణింపబడుతుందని అయన తెలిపారు.

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం

స్థానిక కేంద్రీయ సంస్కృత విద్యాపీఠంలో విద్యాసంబంధాలోత్సవాలు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతనజరిగాయి.

ఈ సందర్భాన కమిషనరు గవర్నరు ప్రసంగిస్తూ దక్షిణ భారతదేశం. యావత్ భారతదేశ సంస్కృతికి విజయమని, గత ప్రసక్తిని తిరిగి దక్షిణ భారతదేశం పొందగలదని ఆశాభావం వ్యక్తంచేశారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ ఈ పీఠాన్ని అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందని తెల్పారు.

తిరుపతిలో పోస్టు కవర్లు నాస్తి

తిరుపతి, ఆగస్టు 6

తిరుపతిలో 10, 12 రోజులుగా పోస్టు కవర్లు మెయిన్ పోస్టాఫీసులోగాని, సబ్ పోస్టాఫీసులోగాని దొరుకుటలేదు. మరో పాంధరోజులవరకు కవర్లు వచ్చే సూచనలు లేవని పోస్టల్ అధికారులు తెలియజేశారు.

(ప్రె. వి.)

బెల్లంపల్లిలో పోలీసుల దుశ్చర్యలు

బెల్లంపల్లి, ఆగస్టు 2

ఈ నెల ఒకటవ తేదీన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రంగనాథ్, మరో కానిస్టేబుల్ హైదర్, జిల్లా విజిలెన్స్ ఫెడరేషన్ సెక్రటరీ కార్యదర్శి శ్రీ మల్లేశ్, యూనియన్ ఆఫీసు టి. యు. సైకిళ్లు తీసుకెళ్లి తమ్మదియ్యాల సమీపాన చేలో పని చేస్తున్నారు. ఒక గంటసేపాక పోలీసు లాఠీలతో వచ్చారు.

ఈ పోలీసుల దుర్చర్యలకు నిరసనగా 200 మంది యువకులు ప్రదర్శన జరిపారు.

సంద్యాలలో రైల్వే కార్మికుల నిరసన సభ

సంద్యాల, ఆగస్టు 6

అఖిలభారత రైల్వే కార్మికుల పోరాట సమితి అధ్వర్యంలో సంద్యాల కమిటీ జూలై 22 నుండి 28 తేదీ వరకు నిరసన వారం జరిపింది.

రైల్వే కార్మికులు నిరసన బ్యాడ్జీలు ధరించారు.

26 వ తేదీ సాయంత్రం ఊరేగింపు జరిపారు. ఆ తర్వాత జరిగిన బహిరంగసభకు శ్రీ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు సి.హెచ్. శ్రీహరిరావు, కె. గోవిందాచారి, పి. నరసింగరాజు, వెంకట సుబ్బారెడ్డి, నరసింహయ్య తదితరులు ప్రసంగించారు.

జిల్లా కార్యాలయం భవనప్రారంభోత్సవం

నరసన్నపేట లో

నరసన్నపేట, ఆగస్టు 6

శ్రీకాకుళంజిల్లా, నరసన్నపేట తాలూకా పరిధిలోని కొత్త మున్సిపాలిటీలో మాత్రమే నిర్మించబడుతున్న నరసన్నపేట తాలూకా జిల్లా కార్యాలయం భవనప్రారంభోత్సవం తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పల్లపాలెట్టి రామమూర్తి అధ్యక్షతన జరిగింది.

పాలకుర్తి మహిళాసభ శ్రీ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. నరసన్నపేట తాలూకా ప్రదేశ్ యూనియన్ నాయకులు శ్రీ రేగిడి సింగమిశ్యారావు తాలూకా కార్యదర్శి శ్రీ పల్ల అప్పలనాయుడు యూనియన్ ప్రధానకార్యదర్శి పి.వి.రావు తదితరులు ప్రసంగించారు.

వరంగల్ బీడీవర్కర్స్ సమావేశం

వరంగల్, ఆగస్టు 3

వరంగల్ పట్టణ బీడీ సిగారు వర్కర్స్ యూనియన్ వరంగల్ కార్యదర్శి విస్తృత సమావేశం శ్రీమతి వంగల పద్మ అధ్యక్షతన జూలై 28 న జరిగింది.

ఈ సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ ఎం. కోటారెడ్డి దేశంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వివరించి ధరల వ్యతిరేక పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మహిళా సభ్యురాలు శ్రీమతి కమలమ్మ మహిళా సమస్యలు, గృహిణిగా నిర్వహించాల్సిన బాధ్యతలను వివరించారు.

బీడి, సిగార్ తయారీ ప్రధాన కార్యదర్శి యస్. రాజారావు గత సమావేశం నుండి యింతవరకు నిర్వహించిన కార్యకలాపాలు, భవిష్యత్ కర్తవ్యాలు గురించి వివరించి ఈ రంగంలో తీర్మానాలను ప్రవేశపెట్టారు.

ప్రభుత్వం 1000 బీడీలకు రు. 3.50 చొప్పున కొనుగోలు చేసి గెజెట్‌లో ప్రకటించిన జీతాలు చెల్లించాలని, లేదంటే గెజెట్‌లో ప్రకటించిన జీతాలు చెల్లించాలని లేదంటే అగస్టు 15 న తేదీన ధర్నాలు పోరాటాలకు సన్నద్ధం కావలసిందిగా వర్కర్లందరినీ హెచ్చరించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిర్బంధ బోనస్ ఆర్డినెన్సును గుర్తిస్తూ, వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ తీర్మానించారు. సిగరెట్ పన్ను పెరగటం వల్ల పెట్టే చౌక రకాలద్వారా కిలోయిన్నర రూ. 1 కోటి అమ్మిందనీ, దోపిడీ వ్యాపారం, జాతీయం చేయాలనీ, కార్మికపేజీలు అమలు కలిగించాలనీ, ఉద్యోగ రంగాలలోనికి, నిర్వహణలోనికి పట్టణాలకే కాకుండా ప్రభుత్వ ప్రమేయాన్ని ఎక్కువగా ఎక్కువగా చేయాలనీ, ప్రభుత్వం ఏమీ చేయకపోతే ప్రజలు ఏమి చేయగలరో తెలియజేస్తున్నామని మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ మనోరంజన్‌రాయ్ అన్నారు.

ఎకరం భూమిలో నాటకు రు. 64 లం డిమాండు

సంద్యాల వ్యవసాయ కార్మికుల తీర్మానం

సంద్యాల, ఆగస్టు 4

ఎకరం భూమిలో నరినాట్లుపేసినందుకు రు. 64 లు యివ్వాలని కోరుతూసంద్యాలలో వ్యవసాయ కార్మికులు శ్రీమతి అంకమ్మ అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

సమావేశానికి సుమారు 150 మంది హాజరయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ వాడ్డిరెడ్డి ప్రసంగిస్తూ, వివరించారు. పెరిగిపోయిన ధరల దృష్ట్యా హెచ్చు కూలి సాధనకై వ్యవసాయ కార్మికులు పోరాడవలసిన ఆవశ్యకతను, ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు.

సంద్యాలలోని అన్ని పేటలలోను వ్యవసాయ కార్మిక సంఘ నిర్మాణం అవసరం కలదని ప్రసంగం చేసి, బలమైన సంఘాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆరు నెలలుగా జీతాలు లేక పెద్దాపురం మున్సిపల్ టీచర్ల ఆగచాటు

పెద్దాపురం, ఆగస్టు 3

పెద్దాపురం మున్సిపల్ ఉపాధ్యాయులు గత ఆరు మాసాలుగా జీతాలు లేక కాబోలు వడ్డీకు తమ పాఠ్యాయులు ఇలా పోతున్నారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ యల్. వెంకటేశ్వరరావుకు తమ పాఠ్యాయుల తాము ఎదుర్కొన్న బాధలు వివరించారు.

1973-74 సంవత్సరం నవంబరు నుండి మాకు 80 వేల రూపాయల గ్రాంటు ప్రభుత్వం నుండి రాలేదు. ప్రస్తుతం వస్తున్న మున్సిపల్ ఆదాయం సరిపోవటం లేదు. ఈ పరిస్థితిలో మేము చేయవలసిన ఏమి చేయగలరని అయన అంటున్నారు.

ఉపాధ్యాయులు - నాడ్డువారి తిరిగి ప్రజల సంతకాలు సేకరించి, ముఖ్యమంత్రికి, వారి తాడలు ప్రధాన, విద్యా గ్రాంటు వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ మెమొరాండం పంపుతున్నారు.

జాతీయ బ్యాంకులు

(1 వ పేజీ తరువాయి)

యివ్వని మొత్తం రు. 361.92 కోట్లు అని మంత్రి పేర్కొన్నారు. అప్పటికి అసలు మొత్తం యివ్వగలిగిన బ్యాంకుల రుణాలు రు. 3515.18 కోట్లు.

జాతీయం చేయబడిన బ్యాంకులనుండి అధికంగా రుణాలు పొందిన గుత్తకులుంగా లు మెజారిటీ తమ్మకుతి పెంచేందుకే వినియోగించినట్లు ప్రభుత్వం హామీ యివ్వగలదా అని శ్రీ హెచ్. ఉ. మాలవ్యా ప్రశ్నించారు.

రుణాలివ్వటంలో రిజర్వ్ బ్యాంకు కొన్ని నిబంధనలు విధించినట్లు శ్రీ రావత్ అన్నారు. ప్రత్యేకించి తక్కువలో ఒక ఉద్యోగి ప్రమేయం లేకుండా ప్రభుత్వ రిజిస్ట్రార్లు, రిజర్వ్ బ్యాంకు ప్రాతినిధ్యంతో కమిటీలు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వం బ్యాంకులను ఆదేశించిందని అయన తెలిపారు.

గుత్తకులుంగాలు ఈ రుణాలను ఎలాంటి ఉత్పత్తి లేదా కార్యక్రమాలకు వినియోగించకుండా అన్నివిధాల కాలం ఎక్కువ అనిపించేందుకు ఈ కమిటీలు ప్రయత్నిస్తాయని అయన చెప్పారు.

కారి నిర్మలమ్మ కిష్టయ్యకు రుణాలు యివ్వ ప్రత్యేకదారి పట్టాయేమో దర్యాప్తు ఏమైనా జరిపారా? అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

ఎల్బీనగర్ బెంగాల్‌లోని యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు నిర్లా తరిగిపోయిన రుణాలు యిస్తున్నదు. అవి పట్టాదారులకు పంపిణీ జరుగుతున్నదని ఎల్బీనగర్ కాంగ్రెస్ సభ్యులు తెలిపిన అభిప్రాయంపై ప్రభుత్వం ఏమైనా దర్యాప్తు జరిపిందా అని కూడా ప్రశ్నించారు.

కొన్ని అభియోగాలు వచ్చాయని, ఆ విషయమై బ్యాంకింగ్ శాఖను అడిగామని, అందులో కొన్నింటిని దృష్టిలో కి తీసుకొనటంకూడా జరిగిందని శ్రీ రావత్ తెలిపారు.

చిన్నతరహా పరిశ్రమల కిచ్చిన రుణాల కన్నా అధికమొత్తాలు ఐదు గుత్త కుటుంబాలు కిచ్చినదాయని ప్రభుత్వ అంకెలే తెలియజేస్తున్నాయని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ మనోరంజన్‌రాయ్ అన్నారు.

నిక్సన్ అంగీకారం

(1వ పేజీ తరువాయి)

పనిచేస్తూ వచ్చిన అధ్యక్షులు రాజీనామా ప్రకటించారు.

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించి అన్ని విషయాలు అధ్యక్షులు నిక్సన్‌కు తెలుసునని. 1972 జూన్ 23 న తెల్లవారుజామున ప్రధాన అభియోగి హైదరాబాదులో నిక్సన్ అధికారిక నివాసమైన వైట్ హౌస్‌లో సమావేశమైనట్లు ఆధారాలు లభించాయని సెనెట్ సెలక్ట్ కమిటీ ఛైర్మన్ శ్రీ సామ్ ఎర్విన్ వెల్లడించారు.

వాటర్‌గేట్ పలుమారు

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన వ్యవహారాలలో సంబంధం గల నిక్సన్ గుప్త కార్యాలయాలలో తనిఖీ ఒకటి, తనకు అధ్యక్షులుగా తిరిగి ఎన్నుకోడానికై రిపబ్లికన్ అభ్యర్థులను ఎన్నికల కమిటీకి తెలియజేసిందని, ఈ వివరాలు అసత్యమయినవని రాసినందుకు సీ. బి. ఎస్ కి చెప్పి, ఎన్ బి సి యాక్టింగ్ డైరెక్టరుకు చెప్పినందుకనేనని హాల్డ్‌మన్ నిక్సన్‌కు చెప్పాడు.

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన వ్యక్తులు, తనను అధికరించి, అధ్యక్షత వదలివుండి తొలగించాలని కోరినా తీవ్ర అర్థనను ఎట్టి అవకాశం యివ్వనని తాను నమ్ముతున్నట్లు అయన నిక్సన్ చెప్పారు.

కాని వార్తా మెంబర్లలో నిక్సన్‌ను ఆయన వరకే వారు అనికలుంది రాదితో అంగీకరించలేదు జాతీయపరిశీలన కమిటీ నిక్సన్‌పాలిన ఎదురణలలో అధ్యక్షుడు నిక్సన్‌ను గట్టిగా ఎదుర్కొన్నట్లు ఎన్నికల కాలిఫోర్నియా ప్రతినిధి థార్లెస్ విగ్గిన్స్, అధ్యక్షుడు నిక్సన్ తన పదవికి రాజీనామా యివ్వాలనీ, రాజీనామా యివ్వడానికి అయన నిరాకరిస్తే అయనను అభిశంసించి తొలగించేసని యిస్తుందు నిక్సన్ కమిటీకి అంద చేశాడు.

వాటర్‌గేట్ వ్యవహారాలపై

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన వ్యవహారాలలో సంబంధం గల నిక్సన్ గుప్త కార్యాలయాలలో తనిఖీ ఒకటి, తనకు అధ్యక్షులుగా తిరిగి ఎన్నుకోడానికి రిపబ్లికన్ అభ్యర్థులను ఎన్నికల కమిటీకి తెలియజేసిందని, ఈ వివరాలు అసత్యమయినవని రాసినందుకు సీ. బి. ఎస్ కి చెప్పి, ఎన్ బి సి యాక్టింగ్ డైరెక్టరుకు చెప్పినందుకనేనని హాల్డ్‌మన్ నిక్సన్‌కు చెప్పాడు.

వాటర్‌గేట్ కుంభకోణానికి సంబంధించిన అన్ని విషయాలు అధ్యక్షులు నిక్సన్‌కు తెలుసునని. 1972 జూన్ 23 న తెల్లవారుజామున ప్రధాన అభియోగి హైదరాబాదులో నిక్సన్ అధికారిక నివాసమైన వైట్ హౌస్‌లో సమావేశమైనట్లు ఆధారాలు లభించాయని సెనెట్ సెలక్ట్ కమిటీ ఛైర్మన్ శ్రీ సామ్ ఎర్విన్ వెల్లడించారు.

పీరేశలింగం తపాలా బిళ్ళ ఆవిష్కరణ

రాజమండ్రి, ఆగస్టు 6

సంస్కర్త వీరేశలింగం స్మారక తపాలా బిళ్ళను హాజరుకాలేక పోయిన అధ్యక్షులు 16 వ తేదీన వీరేశలింగం కళాశాలలో రాష్ట్ర అకాడెమీ సభలలో ఆవిష్కరించారు.

కత్తిరింపులు

స్వాతంత్ర్యం గురించి వీరేశలింగం హెచ్చరిక

[సంస్కర్త వీరేశలింగం. యువ పురుషుడు కందుకూరి వీరేశలింగం పంతులు గారిని (విటిష్ తొత్తు) అని "(బిటిష్ ఏజెంటు" అని కొందరు తరిగి ఆడ్డుకూడా ఆవాదులు చేశారు మార్గాయన్నప్పుడ్డా స్వాతంత్ర్యం గురించి వీరేశలింగంగారు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆయన స్వీయచరిత్రనుండి ఆయన వ్యాసాలలో నుండి దిగువ ఉదహరించబడుతున్నాయి. సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనం సాధించినప్పుడే అదికూడ్డ జాతీయ పునరుజ్జీవన కార్యక్రమంగా గుర్తించబడుతుంది. సమాజంలో కొద్ది మందికే స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన అది సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లు కాబోదనీ వీరేశలింగంగారు అర్థశతాబ్దం క్రిందట వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ నాటికి వర్తించేవిగా ఉండటం గమనించతగిన విషయం.]

"...జనుల రాజ్యాంగ విషయము లైన స్వాతంత్ర్యములు అక్షర అభివృద్ధి కలిగి గృహము నందాలందరి భద్రతకును త్రిప్పకుండ దూరాలు నివారణకును జాతీయతకు చేయవలసియుండిన దేశపు సౌఖ్యము కలుగజేయును.... రాజ్యాంగ విషయములైన స్వాతంత్ర్యములు, సాంఘిక విషయములు, మత విషయములు, కులాచార విషయములు గూడ ఇట్టివే. వ్యక్తి పొందుచుండుట యత్యంతావశ్యకము. ప్రజాసమూహములైన కులాచారములు మారవలసినవి. ఇవి ఇట్లే యుండవలెనని నియమించుట మానవుని స్వాతంత్ర్యము. ఇట్టి స్వాతంత్ర్యము ఆత్మ శాంతి యొడబడుటకు ద్వేషిస్తుంటాడు. తనవు జాతియందే పరిపాలనము సాగుచుండ వలసియుండగా పరతంత్రత నొందుట మరణ సమానమని తలచి స్వాతంత్ర్యమును పొందుటకు ప్రయత్నించుచుండుట సహజము. ఇట్ట

స్వతంత్రపార్టీలో చీలిక : 7 పార్టీల సంఘటనలో విలీనం సమస్యపై

న్యూఢిల్లీ, ఆగస్టు 5

నూతనంగా ఏర్పాటుచేయబోయే భారతీయ లోక్‌దళ్‌లో విలీనమయ్యే సమస్యపై స్వతంత్రపార్టీలో చీలిక ఏర్పడనున్నది.

ఈసమస్యపై అంతకుముందే వి. కె. డి చీలిపోయిన విషయం పాఠకులకు విదితమే.

విలీనం సమస్యపై నిర్ణయం తీసుకునేందుకు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సదస్సులో నేడు మసాని, పీలూమోడీ అనుయాయులు పూర్ణవిద్దాలు.

సదస్సు జరిగే హాలులోనే ప్రతినిధులను పెదరింపులు జరిగిందని, ఢిల్లీ పార్టీ అధ్యక్షులు శ్రీ యూనస్‌పై చేయిచేసుకోవటం జరిగిందని శ్రీ మసాని చెప్పారు.

కాంగ్రెసుకు భారతీయ లోక్‌దళ్ ప్రత్యామ్నాయం కాజాలదని, జయప్రకాశ్ నడుపుతున్న పార్టీరహిత ఉద్యమమే ప్రత్యామ్నాయమని ఆయన చెప్పారు.

ఇది యిలా వుండగా స్వతంత్రపార్టీని రద్దుచేసి వి. యల్. డి. లో పార్టీ విలీనం అయినప్పటికి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఢిల్లీ, హర్యానా శాఖలు మామూలుగానే కొనసాగుతాయని ప్రకటించబడింది. ఈ రాష్ట్రాల నాయకులు పై మేరకు ఒక ప్రకటన చేశారు.

ఢిల్లీ సదస్సు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఆగస్టు 29 న ఎర్రకోట భారతీయ లోక్‌దళ్‌లో విలీనం కావాలని స్వతంత్రపార్టీ జాతీయ సదస్సు నేడిక్కడ నిర్ణయించింది ఈ మేరకు ఢిల్లీలో జరుగుతున్న జాతీయ సదస్సు తీర్మానం ఆమోదించింది.

మహారాష్ట్ర, తమిళనాడు, ఢిల్లీలకు చెందిన మినహా అనుయాయులు 57 మంది తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. తీర్మానానికి అనుకూలంగా 467 మంది ఓటువేశారు.

జాతీయ కార్యవర్గంతో సంప్రదించి పార్టీ నిర్ణయం తీసుకుంటానని ప్రకటనచేసిన అధికారాన్ని పార్టీ అధ్యక్షులు శ్రీ పీలూమోడికి యీ సదస్సు యిచ్చింది.

భారతీయ లోక్‌దళ్ ఏర్పాటుకు రెండు రోజులముందుగా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని శ్రీపీలూమోడి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు

స్వతంత్రపార్టీ 1959 లో ఏర్పడింది.

జంట నగరాల్లో 600 పడకల ఆస్పత్రి

హైదరాబాద్, ఆగస్టు 5

అయిదవ పంచవర్ష ప్రణాళికాకాలానికి జంటనగరాలలో 600 పడకల ఆస్పత్రిని ఆధునిక సౌకర్యాలతో నెలకొల్పాలని నిర్ణయించినట్లు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు

పెండ్లిపాటిలను తొంగించడంవల్ల గత ఏప్రిల్ చివరివారంలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం నిలిచిపోయినమాట వాస్తవమని విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రాజారాం శ్రీయుతులు శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

పాత కంట్రాక్టర్లను పక్కాంలో నిలిచేయనందున వారికి యిస్తున్న రేటు అధికంగా వున్నందువల్ల వారి కాంట్రాక్టులను రద్దుచేసి కొంత తక్కువ రేటుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనికి యివ్వడం జరిగిందని అన్నారు.

లోగడ రేటుకు ప్రభుత్వం అంగీకరించినని అందువల్ల ఎవరిపైనా బర్డెన్ తీసుకోవడం సమంజసం కాదని అన్నారు.

శ్రీయుతులు వంకా సత్యనారాయణ, శ్రీరాములు తదితరులు మాట్లాడుతూ ఇంజనీరు కాంట్రాక్టర్లతో లాలూచీపడి ఎక్కువ రేటు సిఫారసు చేస్తే ప్రభుత్వం ఆమోదించిందని, కొరి నర్యాయం అభ్యంతరం చెప్పని అర్థిక సలహాదారులు వారి కాంట్రాక్టు రద్దు సందర్భంలో రేట్లు ఎక్కువగా వున్నాయని చెప్పటంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

విద్యా బిల్లు

సమగ్రవిద్యాబిల్లును ప్రస్తుతసమావేశంలో ప్రవేశపెట్టడం సాధ్యంకాదని, వ్యాయవంతమైన అంశాలు పరిశీలనలో వున్నాయని, కొత్త పద్ధతి సమావేశంలో ప్రవేశ పెడతామని విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు శ్రీ చేమూరిల్లి శ్రీ కృష్ణ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వైద్య ఉద్యోగుల నిరశనం

తమ కోర్కెలపరిష్కారానికై వైద్య ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఉస్మానియా ముందు జులై 15 నుండి దశలవారి నిరాహార దీక్షలు జరుపుతున్నారని, వారితో ఈ రోజు అంగీకారం కుదిరిందని అదనంగా డబ్బు అయ్యకాని వారి కోర్కెలను అమలుపరుస్తామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

మాచెర్ల కాలేజీలో బి. కాం.

మాచెర్ల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కాలేజీలో బి. కాం. ను రద్దు చేయాలని సూచించారని, అయితే ఆ కోర్సును కొనసాగించవలసిందిగా డి.యి.ఐ. ఆదేశం సంపాదించి విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అవసరమైతే పార్టుటైమ్ ఉద్యోగులను తీసుకొనేందుకు ప్రిన్సిపాల్‌కు అధికారం యివ్వబడిందని చెప్పారు.

డీ ప్ కట్

(1వ పేజీ తరువాయి)

శ్రీ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వం డబ్బు విడుదల చేయకపోవడం, కాంట్రాక్టర్లు సమస్యలో వని నడిచేవి పెళ్ళడం, ప్రభుత్వపు డబ్బు విడుదల చేయకపోవడంవల్ల కాంట్రాక్టర్లపై పెనాల్టి విధించడానికి వీలుకాక పోవడం దీనివలన 100 శాతం పెండింగు రేటు పెంచడం, సాగర్ నిర్మాణంలో క్రమబద్ధంగా జరుగుతూ వచ్చిన వ్యవహారమని శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ తెలిపారు. దీని విచారణకు సబ్ కమిటీని నియమించాలని కోరారు.

డీప్‌కట్ వ్యవహారం చాలా తొందరగా వుంటుంది. ఏదన్నింటిపై దర్యాప్తు జరపాలని శ్రీ శ్రీరాములు కోరారు.

ముఖ్యమంత్రి తోట్యం చేసుకొని వివరాలమిస్తూ పొరపాటు ప్రణాళికలవల్ల సారు నిర్మాణం పూర్తికావడానికి నష్టం వాటిలింపని, గతంలో జరిగినదాన్ని తప్పక చెయ్యాలని అన్నారు. అన్నిటిపై విచారణ జరుపుతామని ప్రభుత్వ వ్యవధి చాలదన్నారు.

అంతకుముందు శ్రీకృష్ణమూర్తి నాయుడు శ్రీ శ్రీనివాసులరెడ్డికి సమాధానమిస్తూ, యీ కాంట్రాక్టర్లకు రు. 10 లక్షల అడ్వాన్సు యివ్వబడ్డాయి, దాన్ని రాబడుతున్నట్లు తెలిపారు.

డబ్బులేదని పొక్కవక్కచెబుతూ పాతపని విషయంలో కాంట్రాక్టర్లకు రు. 1.6 కోట్లు అడ్వాన్సులు యిచ్చారని శ్రీ శ్రీకృష్ణ ఎత్తిచూపారు.

ఆడిటోరియం వారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 5

కళల అభివృద్ధికి తెలుగు దేశంలో మంచి దియేటర్లను ప్రతి పట్టణంలోనూ నిర్మించవలసిన అవసరాన్ని పున్నదనిస్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ అధునీకరణ ఆడిటోరియం ప్రారంభోత్సవ సభలో ప్రసంగించిన వక్తలు విజ్ఞప్తి చేశారు.

ఆడిటోరియంకు దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ టి. ఏ. శ్రీనివాసన్ ప్రారంభోత్సవం చేస్తూ ఒక దేశ గొప్పతనం అదేశ సంపద పైనగాక సాంస్కృతిక రంగ స్థాయినిబట్టి నిర్ణయించ బడుతుందన్నారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్ర డైరెక్టర్ శ్రీ దాలాంత్రపు రజనీకాంతరావు సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్మిషన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగిస్తూ మంచి థియేటర్లు లేకపోవటం వలననే తెలుగువారి నాటక రంగం వెనుకబడి వున్నదన్నారు.

ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు శ్రీ వి. యు. రామకృష్ణ స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణ వివరాలు తెలిపారు.

శ్రీమతి మంగళా శ్రీనివాసన్ నిర్మాణంలో పాల్గొన్నందుకు బహుమతులు అందజేశారు. ఇన్‌స్టిట్యూట్ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. వేణుడే వందనసమర్పణ చేశారు అనంతరం విజయవాడ ఏన్సర్స్ కుమారి ఉష, కుమారి సుమలు నృత్య ప్రదర్శనలు యిచ్చారు. (పి. యు.)

20 ఏళ్ల కష్టం- ఇన్ సెంట్ టీ

డార్జిలింగ్, ఆగస్టు 5

20 ఏళ్ల పరిశోధన అనంతరం "ఇన్ సెంట్ టీ" కనిపెట్టినని కుర్సియాంగ్‌కు చెందిన న్యాయవాది గాబ్రియేల్ ఫ్రాన్సిస్ చెప్పారు.

శనివారం ఆయన, ముడి టీ, పనిలేని టీ, మామూలు టీ చేసి విలేకరులకు చూపారు.

ఆంధ్రప్రదేశ్‌లో 101 హత్యలు

జూన్ మాసంలో

హైదరాబాద్, ఆగస్టు 5

ఈ సంవత్సరం జూన్ మాసంలో ఆంధ్రప్రదేశ్‌లో 101 హత్యలు, 18 దండిపోటు దొంగతనాలు జరిగాయని నేడిక్కడ విడుదల చేయబడిన అధికార ప్రకటనలో తెలియజేయబడింది

ఈ సంవత్సరం జూన్ మాసాంతానికి 63.4 శాతం వేరాలు ఆమోదించబడగా గత సంవత్సరం యిదే కాలంతో పోల్చిచూస్తే ఇది రెండు శాతం తక్కువ. రాష్ట్రంలో జూన్ నెలలో రు. 96 లక్షల విలువగల ఆస్తులు దొంగిలించబడినవి.

పుదుచ్చేరి అప్రోప్రియేషన్ బిల్లు

వార్డ్ మెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

పుదుచ్చేరి అప్రోప్రియేషన్ బిల్లు 1974 ను నేడు రాజ్యసభ ఆమోదించింది. ఈబిల్లును లోక్‌సభ ఇంతకుముందే ఆమోదించింది.

1974-75 ఆర్థిక సంవత్సరానికి రు. 14.01 కోట్లను ఖర్చు చేయటానికి ఈబిల్లు అనుమతి ఇస్తుంది.

అంతకు ముందు చర్చలో పాల్గొన్న సభ్యులు, పుదుచ్చేరిలో పరిపాలన ప్రతిపక్ష సభ్యులు, తమ అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు తమ సమాధానాలు చెప్పారు.

ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ సమాధానమిస్తూ అనంతరం బిల్లును సభ ఆమోదించింది.

లంచం తీసుకుంటున్న యస్.ఐ అరెస్టు

విజయవాడ, ఆగస్టు 5

ఆటవీ అధికారులు కృష్ణాజిల్లా అంబుమిల్లి పోలీసుస్టేషన్ ఎస్.ఐ పిచ్చర్ యస్. అప్పారావును అవినీతి నిరోధకశాఖ వారు నిన్న పట్టుకున్నారు.

ఒక కేసులో సంతరిధించి రు. 150 నగదు ఆయన తీసుకుంటున్నాడు. యస్. ఐ. ను అరెస్టుచేసి ఏ.సి.బి పై విచారణ చేశారు. అవినీతి నిరోధక శాఖ డి. జస్. పి. శ్రీ వాల్తాయణరావు దేశముఖ్ యస్. ఐ. శ్రీ అప్పలకొండ సాయంతో అప్పారావును అరెస్టుచేశారు.

తుఘాగంజ్ మంపు

హుచిమిహోర్, ఆగస్టు 5

కళ్యాణి, రాయదాక్ నదుల వరదల మధ్య ఉత్తరాంచల్ సబ్ డివిజన్ పరిధి ప్రాంతం యిరుగిపోగా 55000 వేలమంది నిర్వాసితులయ్యారు.

ఒక వ్యక్తి 87 ఎకరాలు మరణించాయి 5,000 మందికి జీవనోపాధి అత్యవసరం కలిగించబడింది.

భారత్ కు-సోవియట్ సాయం : సోవియట్ మంత్రి వెల్లడి

మాస్కో, ఆగస్టు 5

దనవ ప్రణాళికాకాలంలో బొగ్గు పరిశ్రమను మరింతగా అభివృద్ధిపరచేందుకై భారతదేశానికి సోవియట్ యూనియన్ సహాయంచేయనున్నట్లు సోవియట్ బొగ్గు పరిశ్రమమంత్రి టోరిన్ ప్రావదాతో తెలిపాడు

సింగ్రౌలీ బొగ్గు గనులలో పంచత్వరానికి 80 మంది నూరులక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చెయ్యడానికి, రాణిగంజ్‌లో పంచత్వరానికి సుమారు 24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చెయ్యడానికి వీలుగా అధునిక యంత్రాలతోకూడిన బొగ్గుగనులను అభివృద్ధి పరచుకోడానికి భారత దేశానికి సోవియట్ సాంకేతిక సహాయం అందచేస్తుందని ఎ.పి. యన్. వార్తాసంస్థకు ఆయన యిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

1975 వ సంవత్సరంలో పై ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పరికరాలను సోవియట్ యూనియన్, భారతదేశనిపుణులు సంయుక్తంగా రూపొందిస్తారని కూడా ఆయన చెప్పారు.

బిహారులోని రామఘర్, కేర్లాపుండి, పెంగ్ లలోని బొగ్గుగని ప్రాంతాలలో సంవత్సరానికి 85 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చెయ్యడానికి వీలుగా సోవియట్ యూనియన్ సహాయం చేస్తుందని చెప్పాడు.

కేర్లా-పెంగ్ ప్రాంతాలలో బొగ్గు గనుల సమూహాలు రూపొందించేందుకై సోవియట్ నిపుణులు సహాయం చేస్తారని తెలిపాడు.

బొగ్గు గనుల సమూహాలు, నిర్మాణాలను రూపొందించడమే కాక, ఉత్తరప్రదేశ్‌లోని సింగ్రౌలీ ప్రాంతంలో బొగ్గు నిక్షేపాల పరిశోధన కార్యక్రమంలోకూడా సోవియట్ యూనియన్ సహాయం చేస్తుంది

1974 డిసెంబరులో బొకారో, బిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీల అవసరాల నిమిత్తం ఐదు బొగ్గు గనులను అభివృద్ధి పరచేందుకు ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు, అందులో సోవియట్ యూనియన్ భారత్‌కు సహాయం అందచేస్తుందని ఆయన చెప్పాడు.

కరుణానిధితో శ్రీ ధార్ చర్చలు

మద్రాసు, ఆగస్టు 5

కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి.పి. ధార్ నేడు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో చర్చలు జరిపాడు. రాష్ట్రంలో అదనపు విద్యుత్ సమీకరణ విషయంపై వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

చర్చల అనంతరం శ్రీ కరుణానిధి విలేకరులతో మాటాడుతూ వ్యవసాయ రంగంపై నమ్మకాలను పెంచాలని కేంద్రం రాష్ట్రాలకు యిచ్చిన ఆదేశాలను శ్రీ ధార్ వివరించారని అన్నాడు. సన్నకారు రైతులకు దెన్ని తగులకుండా వ్యవసాయ రంగంపై పన్నులను విధించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

ఆహార పదార్థాల ధరలు 24.8 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 5

1974 జూన్‌తో ముగిసే సంవత్సరంలో గోధుమ బోకు ధర 70.1 శాతం, బియ్యం బోకు ధర 38.5 శాతం పెరిగిందని అర్థిక వ్యవహారాల శాఖ ప్రకటించింది.

మొత్తమ్మీద సంవత్సరంలో ఆహార పదార్థాల ధరలు 24.8 శాతం పెరిగాయి. చేపలు, గుడ్లు, మాంసంకు సంబంధించి ధరలు 41.6 శాతం, నూనెల ధరలు 24.2 శాతం, ఆహార దాన్యాల ధరలు 27.6 శాతం, పండ్లు కూరగాయల ధరలు 22.6 శాతం, పాలు, పాల ఉత్పత్తుల ధరలు 20 శాతం, ఇతర పదార్థాల ధరలు 23.8 శాతం పెరిగాయి. దుస్తుల ధరలు 23.3 శాతం, సన్నధాన్యాల ధరలు 44.7 శాతం, పేరుకెగసినూనె 13.7 శాతం, కొబ్బరినూనె 56.9 శాతం పత్తిదారాల ధరలు 4.0 శాతం పెరుగగా బెల్లం ధర 15 శాతం తగ్గింది.

ఇది కాలంలో పుగాకు, ఉత్తుపాదియాల ధరలు 52.6 శాతం, రసాయనాలు 33.4 శాతం, పారిశ్రామిక ముడిపదార్థాలు 20.1 శాతం పెరిగాయి

1974 మే 31 వ తేదీతో ముగిసిన వారంలో కరెన్సీ చలామణి రు. 10 కోట్లు, బ్యాంకుల డిపాజిట్లు 96 కోట్లు, డిపాజిట్లు రు. 58 కోట్లు పెరిగాయి.

ఎయిర్ ఇండియా ప్రతినిధి ఖండన

బొంబాయి, ఆగస్టు 5

హాంకాంగ్‌లో ఒక ఎయిర్ ఇండియా కమాండర్‌ను, నష్టు అధికారిని ఈ నెల 3 వ తేదిన వారి నివాసంలో నుంచి అపహరించి వింపనెల్లు వ. తేతలలో పట్టిన వార్త నిజమని నేడు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు ఇక్కడ ఖండించారు

గురువారం జారీచేయబడినదిగా హాంకాంగ్‌లోని పై లెటరును కార్పొరేషన్ ఆదేశించినని, పైలెట్ల హోటల్ బిల్లులను చెల్లించలానికి కార్పొరేషన్ వినాకరించినదివచ్చిన వార్తలు పరస్పర నమ్మకానికి అయినన్నాయి.

కాల్పులు

(1వ పేజీ తరువాయి)

విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ విడ్రించిన అంశం విషయంలో తనకు ఎట్టి అనుమానాలేదని, తనకు ఎట్టి ప్రైవసీ ఎజెంటు నిర్ణయిస్తారని అరిఅహారం పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో మరొకటి యోస్ చెప్పారు. ప్రైవసీ భవిష్యత్తును గురించి మాత్రమే తనకు ఆసక్తి కలదని ఆయన అన్నాడు.

అమెరికా ఒత్తిళ్ళకు వర్గీకరణ పొందకుండా స్వతంత్ర విధ్యాహస్తాలుంటుందని అది పూర్తి ఉద్యమం ఏర్పాటుకని, అట్టి వైఖరివల్ల కలిగే ఏరికాలు శాంతి శక్తులకు గాని, ప్రైవసీ ప్రయోజనాలకు రక్షణకు పోరాడేవారికిగాని, ప్రైవసీ ప్రజలకుగాని సంతృప్తి కలిగించవని ఆయన అన్నాడు.

వరోక్షంగా స్వతంత్రపరిస్తున్న శక్తులతో తాను సంప్రదించలేదు అనలేదని అన్నాడు.

గ్రీక్ మిలిటరీ జుంటాను పైప్రస్‌లో జరిగిన తిరుగుబాటులో ప్రత్యక్ష జోక్యంకలదని ఆయన తన ఆరోపణను వెనుకదుట్టాటించాడు.

ఫ్యూగు స్తా రెవుపద్ధజోక్యం

ఏథెన్స్, గ్రీక్ పైనిక దళాల మధ్య నేడు పైప్రస్ ఆగ్నేయ ప్రాంతం అయిన ఫ్యూగుస్తా రేవు ప్రాంతంలో తీవ్ర పోరాటం జరిగినట్లు జరాన ప్రతినిధి తెలియజేశాడు.

పైప్రస్ అధ్యక్షుడికి, పైప్రస్‌లోని గ్రీక్ ప్రజల నాయకులకు ఒత్తిడి వహించవలసిందిగా జరాన విజ్ఞప్తిచేసినట్లు ఆ ప్రతినిధి తెలిపాడు.

భాక్రా కేంద్రంలో విద్యుదుత్పత్తి కుంటు!

చండీఘడ్, ఆగస్టు 5

రిజర్వాయర్ ఎడమవడ్డున విద్యుదుత్పత్తి సెట్లలోకి నీరు వచ్చినందున భాక్రా కేంద్రంలో ఉత్పత్తి బాగా తగ్గించినట్లు అధికారులు ప్రకటించారు. కుడివైపు యూనిట్లు కూడా దెబ్బతిన్నట్లు వారు తెలిపారు. పరిస్థితి సంజాలి, హర్యానా రాష్ట్రాలలో విద్యుత్ సరఫరాలో బాగా కోతవిధించినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

మంత్రి హామీ

(1వ పేజీ తరువాయి)

ప్రాయించుకున్నట్లు శ్రీ రజాలి తెలిపారు.

మంత్రి శ్రీ రాజమల్లు జవాబు చెబుతూ శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది హెల్త్ వర్కర్లు రాష్ట్రంలో 500 మంది నిరుద్యోగులుగా వున్నారని త్వరలో వారికి పనులు నియంత్రణ కాలంలోనైనా ఉద్యోగ వసతి కల్పిస్తామని హామీయిచ్చారు.

ప్రభుత్వ పాలలో కల్తీ

ప్రభుత్వం సరఫరాచేసే పాలలో కూడా కల్తి జరుగుతున్నదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు నిన్న ఇక్కడి శాసన సభలో వెల్లడించారు.

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ సన్నారావు అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ అందరూ పాలలో కల్తి చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు పలువురు సభ్యులు ప్రభుత్వం సరఫరాచేసే పాలలో కల్తి జరుగుతుందని చెప్పి వుండటంలేదని ఫిర్యాదుచేశారు.

పాలలో నీరు అధికంగా కలుపుతున్నారని, కతిపయ శిక్షలు విధించడం తగదని మందులను కల్తి చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ప్రభుత్వ విధానం ప్రకారం పాలలో కనీసం 5 శాతం వెన్న వుండాలని 3 శాతం వెన్నగల పాలను సరఫరాచేస్తే 40 శాతం కల్తి జరిగినట్లు భావించబడుతుందని, శిక్షను అప్పుడని మంత్రి ప్రకటించారు.

శ్రీ వెంకట సత్యనారాయణ (కమ్యూ) మరి అవు పాలు సర్వగా వుండి వెన్న 3.5 శాతం మాత్రమే వుంటుంది. ప్రభుత్వ ఉత్పత్తిని సవరించడానికి ప్రయత్నించాలి.

శ్రీ వెంకటేశం: ప్రభుత్వం సరఫరాచేసే పాలు 5 శాతం వెన్నతో వుండటం లేదు. తక్కువగా వుంటుందని చెప్పారు.

వాకౌట్

[1 వ పేజీ తరువాయి]

రణలు ఇవ్వడం పద్ధతి కాదు" దీనిపై వాజ్ఞ వారిని పరిశీలించడానికి అవకాశంలేదు

శ్రీ శ్రీకృష్ణ : అనుబంధ బిల్లు : బిల్లులో ఒక భాగమా?

ముఖ్యమంత్రి : అలా లేదు.

శ్రీ శ్రీకృష్ణ : అయితే సమ్మతి పరిణామం ప్రతిపాదించడం ఎలా చేయవుతుంది?

ముఖ్యమంత్రి : మీరు ప్రతిపక్షగా తీసుకోండి. బిల్లును ఆమోదించండని చెప్పగానే పలువురు సభ్యులు లేచి అభ్యంతరం తెల్పడానికి ప్రయత్నించారు.

కాని డిప్యూటీ స్పీకరు వారి అభ్యంతరాలను తోసిపుచ్చుతూ, బిల్లును సభలో ఆమోదిస్తూ, ఆమోదానికి ప్రవేశపెట్టాల్సిందిగా మంత్రి శ్రీ కృష్ణాగారును అడిగారు.

అంతకుముందు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి లేచి నిలబడిన శ్రీ ఎస్. పెంకటయ్యంగారు విషకుండా బిల్లు ఆమోదానికి అనుమతించినందుకు విరసనగా వాకౌట్ చేశారు.

డిప్యూటీ స్పీకర్ బిల్లును ఆమోదానికి ప్రతిపాదిస్తున్నప్పుడు సభలో పెద్ద గందరగోళ పరిస్థితి ఏర్పడింది దాదాపు అనుగుణపరిగా సభ్యులు తమ అభ్యంతరాన్ని ఒకేవారి లేచి తెలపడానికి ప్రయత్నించారు. విషయించకోకుండా డిప్యూటీ స్పీకరు తన పనిని కొనసాగించారు

విరసనగా మార్క్సిస్టు సభ్యులు శ్రీ ఓంకార్ సభనుండి వాకౌట్ చేశారు.

ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ పాపిరెడ్డి, శ్రీ మ. జనార్దన రెడ్డిలు కూడా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి సభనుండి వెళ్ళిపోయారు.

తర్వాత బిల్లును సభ ఆమోదించింది.

బ్లాకు మార్కెట్ దాడుల నిర్బంధం

వరంగల్, ఆగస్టు 5

నిత్యావసర బ్లాక్ మార్కెటు చేసిన నేరానికి వరంగల్లు చెందిన శ్రీ మాక గుమస్తరణం, శ్రీ రామకృష్ణనారాయణను అంతరంగిక భద్రతాశాఖ క్రింద అరెస్టుచేసి సెంట్రల్ జైల్లో నిర్బంధించారు.

అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్ట

పంజాబ్ మంత్రివర్గంపై

చండీఘడ్, ఆగస్టు 5

శ్రీ జైలసింగ్ నాయకత్వాన వున్న కాంగ్రెస్ మంత్రివర్గంపై అకాలీ దళ సభ్యుడు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని సంతోష్ కాసన సభ నేడు తోసి వేసింది.

తీర్మానానికి అనుకూలంగా 26 ఓట్లు, వ్యతిరేకంగా 60 ఓట్లు వచ్చాయి.

ఆనవసరమ్ సభ్యుడు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగా, 10 మంది సభ్యులున్న తమ్యూనిస్టు ఎక్కం, మార్క్సిస్టుపార్టీ సభ్యుడు ఓటింగ్‌కు పాల్గొనలేదు.

తైకలూరు సమితి అధ్యక్షుని అరెస్టు

ఎరువుల పర్మిట్లలో అక్రమాలకుగాను

విజయవాడ, ఆగస్టు 5

అంతరంగిక భద్రతా చట్టం క్రింద ఈ రోజు తెల్లవారుజామున కైకలూరు పంచాయతి సమితి (కృష్ణా జిల్లా) అధ్యక్షులు శ్రీ నందిపాటి వెంకట నరసింహరాజును అరెస్టు చేశారు

అరెస్టు కాబడిన శ్రీ రాజు కొద్దిమంది వ్యవసాయదారుల అరికాడులతో, గ్రామాభివృద్ధి అధికారులతో కలసి 100 మంది రైతుల కొంగనంతకాలంతో ఎరువులను పర్మిట్లు సంపాదించారని, వారిలో ఏ ఒక్క రైతు ఎరువులు పొందలేదని అరెస్టుకు ఆర్డర్లిచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ తెలిపారు.

పెలట్టు సమ్మె కొనసాగింపు

గిల్టు నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 5

సమ్మె చేస్తున్న ఎయిర్ ఇండియా పైలట్లు తమ ఆందోళన కొనసాగిందాలని నిర్ణయించారు.

నేడిక్కడ జరిగిన ఇండియన్ పైలట్స్ గిల్డు సమావేశం ఆందోళనను ఉపసంహరించుకోవాలన్న పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ విజ్ఞప్తిని తిరస్కరించింది.

నేటితో ఎయిర్ లైన్సు లాకౌట్ మూడవ రోజుకు, సమ్మె 4 వ రోజుకు చేరింది.

మండపేటలో ప్రభుత్వ వాత్యగ్రంథాల బాకీమార్కెటు

మండపేట, ఆగస్టు 5

తూర్పుగోదావరిజిల్లా మండపేట పట్టణంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల బ్లాకు మార్కెటులో అమ్ముతున్నారు. పాఠ్య పుస్తకం కావలసినచో గైడ్ కొనమంటున్నారు. గైడ్ కొనవిలో ఒక రూపాయి అదనంగా ఇమ్మంటున్నారు.

7 వ తరగతి ఇంగ్లీషు రు. 2.30 పైసలు, గైడు రు. 3.60 పైసలు ఈ విధంగా వున్నాయి.

గైడ్సు రకాలు, ప్రభుత్వ పుస్తకాలకు హెచ్చు రేటు ఎమిటి అని అడిగితే "ప్రభుత్వంవారు ఎన్నియు చేయలేదు. ప్రైవేటు వర్తకులవద్ద కొన్నాం." అంటున్నారు. ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు, విద్యా వనరు వస్తువులు రేట్లు కూడా స్టాకులో వున్నాయి. సామాన్య ప్రజలకు విలువ పాఠ్య పుస్తకాలు పెద్ద సమస్యగా తయారయాయి.

ఇస్కస్ శాఖ

తూర్పుగోదావరి జిల్లా మండపేట పట్టణంలో భారత-సోవియట్ సాంస్కృతిక సంఘ సమావేశం మున్సిపల్ కౌన్సిల్ హాలులో డాక్టరు జి. ఉదయ్య చౌదరి వి. ఎస్. ఎమ్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన జులై 28న జరిగింది. సభలో భారత సోవియట్ యూనియన్ మధ్య రాజకీయ ఆర్థిక సంబంధాలను పెంపొందించుకోవలసిన అవసరం గురించి డాక్టర్ వెలికాని స్టాలిన్, కృష్ణయ్య లెక్చరర్ (వి. యస్. యం. కాలేజి), శ్రీ భద్రిరాజు, శ్రీ మేకా పట్టాభిరామయ్య (లాయర్లు) ప్రసంగించారు. మండపేట పట్టణంలో భారత-సోవియట్ సాంస్కృతికసంబంధాలను నూతనంగా ఏర్పాటు చేయుటకు నిర్ణయించి, శ్రీ మేకా పట్టాభిరామయ్యను బాధ్యతఅప్పచెప్పబడింది. పరిశుభ్రపట్టణంలో వ్యాపారస్తులు, కాలేజి, పాఠశాలల ఉపాధ్యాయులు, పురప్రముఖులు హాజరైనారు. మాడి శాసన సభ్యులు శ్రీ పాలవర్స పనపరామన్న వందన సమర్పణతో సభ ముగిసింది.

శాంతి సాధనకు పాక్ అవరోధాలు

బంగ్లా హైకమిషనర్ విమర్శ

అగ్రా, ఆగస్టు 5

ఉపఖండంలో సుస్థిరశాంతి పాదనకు పాకిస్తాన్ అవరోధాలు కల్పిస్తున్నదని భారతదేశంలోని బంగ్లా హైకమిషనర్ డాక్టర్ ఎ. కె. మాలిక్ నేడు విమర్శించారు.

అగ్రా లైన్స్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1971 యుద్ధం సందర్భంగా స్వాధీనం చేసుకున్న 10వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని భారతదేశం పాకిస్తాన్‌కు అప్పగించిందని, అయినప్పటికి పాకిస్తాన్ బాగ్ బొదార్యాన్ని గ్రహించినట్లు లేదని అన్నారు.

భారత - బంగ్లా సంబంధాలను ప్రస్తావిస్తూ పెట్రోలరిజం, పోషణిజం, ప్రజాస్వామ్య ప్రాతిపదికగాగల యీ సంబంధాలు దెబ్బతినే ప్రశ్న లేదని అన్నారు.

సభలు-సమావేశాలు

కాడ

కరువు, వరద బాధితులకు సాయం

భారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5

దేశంలో కరువు, వరదలకు గురైన ప్రజలకు తగిన సహాయం చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేసింది.

విన్న విజ్ఞప్తి ముగిసిన జాతీయ సమితి జరుగుతోన్న సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేసేందుకు సజావంటి చర్యలను తీసుకోలేదని విమర్శించింది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, దళారులు పెంచేయడం దొంగ నిల్వదారులకు, తక్కువ వ్యాపారులకు, తూనికలకు అవకాశం కల్పించడంవల్ల ప్రజల బాధలను మరింతగా పెంచడం జరిగిందని జాతీయ సమితి పేర్కొంది.

సహాయ నిధులను దుర్వినియోగం చేసే అవినీతి అధికారులు, మంత్రులపైనా, దొంగ నిల్వదారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని, సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రజాకమిటీలను ఏర్పాటు చేయాలని జాతీయ సమితి డిమాండ్ చేసింది.

కరువు, వరదలను ఎదుర్కొనేందుకు దీర్ఘకాల పథకాలను చేపట్టాలని, నదులీంకు కమిషన్‌ను ఏర్పాటుచేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ చర్చలపట్ల హర్షం

కాశ్మీర్ భవితవ్యంపై ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె ప్రతినిధి శ్రీ జి. పార్థసారథిలు, షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్ బేగ్‌లతో జరుపుతున్న చర్చలపట్ల జాతీయసమితి మరో తీర్మానంలో హర్షం ప్రకటించింది.

జమ్ము, కాశ్మీర్‌లో ప్రజాతంత్ర, సెక్యులర్ శక్తులమధ్య మహాద్భుతం, ఐక్యత, సహకార నూతన శకానికి నాంది తర్వలో ప్రారంభించి గలవనే ఆశాభావాన్ని తీర్మానంలో వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, ఇండియన్ యూనియన్‌లో దానిప్రత్యేకస్థానాలకి సంబంధించి అవరిష్కృతంగా వున్న అంతర్గత సమస్యలను జమ్ము - కాశ్మీర్ ప్రజలు, మొత్తం దేశప్రజల ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరంగా పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

ఉన్నదాన్ని పరిష్కరించేందుకైతే మన విశ్వాసాలను, భారత్ న్యాయరేఖ ఉన్మాదాన్ని రెచ్చగొట్టి జనంపై, ఇమేజ్ ఎ.ఇస్లామి. అంటామియాక్టవ్ తమిళ్, యింకా యితర అభివృద్ధి నిరోధక శక్తులను, విచ్ఛిన్న శక్తులను జాతీయ సమితి ఖండించింది.

దేశానికు రు. 1 కోటి కేంద్ర సాయం

శ్రీ అచ్యుతమీనన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6

వరదలవల్ల నష్టపోయిన ప్రాంతాలలో తక్షణ సహాయకార్యాలు చేపట్టేందుకు తొలి అంతరాల ప్రకారం కనీసం రూ. 1 కోట్లు అవసరమని, కేంద్రం యిందులో కనీసం ఒక కోటి రూపాయలైనా మంజూరు చేయాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ విన్న ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఇడిక్కి, కాలికట్, యితర జిల్లాలలో వరదలవల్ల జరిగిన తీవ్ర నష్టాలను ఆయన ప్రధానికి తెలియ చేశారు.

ఆర్థికమంత్రినంప్రదించితనవిజ్ఞప్తిపై నిర్ణయం తీసు గలమని ప్రధాని చెప్పారట్లు ఆయన తెలియజేశారు.

కేరళ రాష్ట్రంలోని కాంగ్రెస్ యు.డి.యు రాష్ట్ర హోంశాఖమంత్రి శ్రీ కరుణాకరన్ నాయకత్వాన ప్రధానికి కలుసుకుని తగినంత మొత్తం సహాయంచేయవలసిందిగా కోరారు. వారితోపాటు సంబంధిత ఇడిక్కి, కాలికట్ జిల్లాలలో సంభవించిన అపార నష్టాలను వారు వివరించారు.

'ఆంధ్రజనతపై లేబర్ కోర్టు విచారణ

హైదరాబాద్, ఆగస్టు 3

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వర్తక ఆంధ్రజనతకు చెందిన నలుగురు ఉద్యోగులు తమకు నష్టపరిహారం చెల్లించలేదని కాంగ్రెస్ కమిటీపై లేబర్‌కోర్టులో పెట్టాకొన్న పిటిషన్లపై విచారణ పెట్టాలంటూ ఈ నెలలో వారంలో వచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తన ప్రతిపాదనను లేబర్‌కోర్టుకు దాఖలు చేసింది.

మగ్గం భవన నిధి వసూళ్లు

తుమకూరు, జూలై 30

నల్గొండజిల్లా తుమకూరులో ఒకటిన్నరలోనే మగ్గం భవన నిధికి రు. 4340 లు వసూలయ్యాయి.

ఈ నెల 20న తేదీన జరిగిన నిధి వసూళ్ల కార్యక్రమంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ రావి నారాయణరెడ్డి, కె. రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, ముత్యం ప్రకాశరావు, కిషన్‌లు పాల్గొన్నారు. మరో రు. 700 వాగ్దానాలు వచ్చాయి

ఇరికాక మరో మ్యుయూపాయులు వసూలు చేయాలని కార్యక్రమం తీసుకోబడింది. వసూళ్ల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

పెండెం వాసుదేవు రు. 200, టి లక్ష్మీనారాయణ రు. 116, లింగా రామాంజయ్య రు. 100, అబ్బుర్ వల్లార్ రు. 301. రంగా శ్రీనివాసులు రు. 500, వెల్లె వైపంతరం రు. 201, కాసం సత్యయ్య రు. 200, శ్రీనివాస అయిరమెల్ రు. 200, అబ్బుర్ రహమాన్ రు. 151, గులాబ్ తండ రు. 51, మిస్త్రాలాల్ సుమారు రు. 300, రాంగోపాల్ కార్మిక రు. 51, యం. ప్రకాశరావు రు. 210 ఆర్. దామోదరరెడ్డి రు. 250, కల్లుగీత కార్మికులు రు. 400, రంగారాములు రు. 201, బెల్లికంశ్వరయ్య రు. 300, జైపాల్ మల్లయ్య రు. 101, రాయల్ రాజయ్య రు. 101, ఎ. శంకరరావు రు. 110, పల్లాల ప్రతాప్‌రెడ్డి రు. 100 లు.

కొత్తగూడెంలో

కొత్తగూడెంలో మగ్గం భవన నిధికి ఈ క్రింది విధంగా వాగ్దానాలు వచ్చాయి.

ఎ. గురు ప్రసాదరావు రు. 516, కె. షకీర్ రు. 116, మోసం నరసయ్య రు. 116, డి.ఎ నిత్యానందరావు రు. 116, యం. రాధాకృష్ణారావు రు. 116, శంకర్ సింగ్ రు. 116 జిల్లాపోడం రు. 50, కె. వెంకటేశ్వర్లు రు. 51, టి. లాల్ రు. 51, జి. సూర్యనారాయణ రు. 51, జి. రాజయ్య రు. 51.

బి. సూర్యారావు, యం. రంగయ్య, యం. బలయ్య, జి. మల్లయ్య, ఎ. రతన్ కుమార్, దేవదాసు, ఎ. హెచ్. యర్లయ్య, షేక్ ఇస్మాయిల్, యం. శాస్త్రి, టి. కర్ణతింగం, సయ్యద్ అన్వర్, యస్. నాగభూషణరావు రూ. 25 చొప్పున వాగ్దానాలు చేశారు.

సింగరేణి కార్మికుల నిర్ణయం

సింగరేణి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పేరున సింగరేణి కార్మికులు, గతంలో వారు ఒప్పుకున్న రు. 2 లక్షల మధ్య నిధిని ఉపయోగించి అంతరాన్ని పూడ్చేందుకు అయా కార్మికులకు చెందిన విషయాలను సంబంధపడేదిగా తాము కోరినట్లు వాణిజ్యశాఖ ఉప మంత్రి శ్రీ ఎ. వి. జాక్షి చెప్పారు.

ఇదిక్కిజిల్లాలో రాష్ట్ర మండలి మిరియాలలో 51%, ఎలకలలో 70% సంపాదించుకున్నట్లు ఆయన తెలిపారు.

వివక్షతలు చూపే వారిని శిక్షించాలి

— గిరి

మోడాసా (గుజరాత్) ఆగస్టు 5

ఉత్తరం, రంగు నిత్యజీవితంలో మనిషికి మనిషికుమధ్య అక్రమంగా వివక్షత చూపే వారిని శిక్షించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

ఇక్కడి హరిజన కాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. అక్కడ హరిజనులు తమకు ఒక పారిశ్రామికవస్త్ర 70 ఇళ్ళు కట్టించి.

అస్పృశ్యతను సామాజిక జీవనంనుండి తుడిచి పెడితేతప్ప మన సాంప్రదాయం నష్టపోవడం గర్వించతగినదేమన్నారు.

వీరేశలింగంగారి ఆశయాలు

మహాశయా!

ఇటీవల ఆంధ్రప్రదేశ్ కానన్నవళ్ళ శ్రీ వి. వి. కె. రావుగారు సద్యోధర నిర్మాత కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగం గారిపై చేసిన వ్యాఖ్య ప్రజలకు ఆగ్రహ కారణమయింది. రావు బహుశా విదుదు (విదిషు) వారిచే పుచ్చుకున్నందున వీరేశలింగంగారు "విదిషకొత్తు" అయితే కేవలి ఎత్తకం పుచ్చుకొన్న మహాత్మా గాంధీని ఎవరని? ఇలాంటి వక్రకవి ఒకటి పుచ్చుకొన్న రవీంద్రనాథ్ ఠాగూర్‌ను ఏమనాలి? అయితే వీరిద్దరూ దాపోయ్యారు ప్రభావంవల్ల వాటిని తిప్పకొట్టారు. అప్పటి వరకు వీరేశలింగం జతికేవుంటే వారు తిరగగొట్టే వారేమో! ఆషీగాక — వీరేశలింగం గారు జాతి నివేక వర్ధని పత్రికలో తమను "దేశాభివృద్ధికై లేఖమైన, ప్రాణ మాంత పాటు పడినవ్య గురువాని" అని చెప్పుకొన్నారు. వారి ఉద్దేశ్యం "దేశాభివృద్ధి కలుగుటకై విద్యా విషయమును, వ్యవహార విషయమునను, సదాచార విషయమునను, నీతి విషయమునను వ్యవహా.....లాన్నాంగ విషయము మునందే నవచేయుట నాయుద్దేశము గాదు" అని రాజ్యాంగ విషయములు నెక్కడ నో మూలమునన్న పరిపాలను. వారి కానుమూలను దూరుచుడకంటే సమీపమునందు పై విషయాలకో కృషి చేయుట యధిక ప్రయోజనకరమని నా నమ్మకం (స్వీయవర్ణనపేజి 85,86). శ్రీ వి. వి. కె. రావు గారివి వీరేశలింగంగారు స్వీయ చరిత్రంలాను తదితర గ్రంథాలు ఒకటేమి శ్రద్ధగా చదివి వీరేశలింగంగారు దేశాభ్యుదయానికి చేసినదేమి గ్రహించి తమ భావాలను మార్చుకొని పరిణతియైన దృక్కోణంలో వీరేశలింగంగారి సేవను గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
శ్రీనివాసచక్రవర్తి,
అమీర్‌పేట, హైదరాబాద్

జోళి బిల్లుల జాతీయం బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న జోళి మిలు మేనేజ్‌మెంట్ పరిస్థితి మరో రెండు సంవత్సరాలు పొడిగించే బిల్లుకు కాలవృద్ధి సవరణ బిల్లును రాజ్యసభ సమ్మతించింది.

బిల్లుపై జరిగిన చర్చకు పారిశ్రామికాభివృద్ధిశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ యజమానులు తిరిగి మిల్లు లను యిచ్చివేసే సమస్యే లేదన్నారు. నేత జాతీయకరణకు అవకాశమున్నా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలోనే ప్రభుత్వం తీసుకొస్తుందని తెలిపారు.

బిల్లుపై చర్చ సందర్భంగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వర్దేశాయ్ మాట్లాడుతూ మిల్లుల యజమానులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించరాదని కోరారు.

రేడియో

గురువారం ఆగస్టు 8
శక 1896 శ్రీ శ్రావణ 17

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (741 కి॥ హెర్ట్జ్)

6-10 భక్తిరంజని శంకరాభరణ, జయదేవ కృతులు: 7-15 సంస్కృత పరిచయం, కిరాతార్జునీయం: కేవలంతుం నరసింహశాస్త్రి: 7-30 లలిత సంగీతం, వాద్యవృందం: 7.45 రవీంద్ర గీతాలు: 11.45 మాధ్యమిక పాఠశాలకు ఇంగ్లీషు పాఠం 9వ తరగతికి: 12.05 ఎస్. రాజమణ్యులు: 1-10 చిత్రసీమ: పల్లెబుర్రి చిన్నోడు, గులేబకావళి కథ, దైర్యవంతుడయ్యా, చెల్లెలి కాపురం: 3.30 ఎస్. రాజమణ్యులు: 7.45 చిత్రసీమ: ప్రేమ పక్షులు, సంసారం పాపం, మనుషులు మమతలు, అడవిరాముడు: 8-15 లలిత సంగీతం: కనకపల్లి నాగేందర్: 8 45 జానపద గేయాలు: 10 00 అఖిలభారత రూపకం: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (841 కి॥ హెర్ట్జ్)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం, దీక్షితదాస కీర్తనలు, సమ్మతిగీతాలు: 7.15 సంస్కృత పరిచయం: 7.45 సంగీత శిక్షణ (జూనియర్ కె.): 8.20 షేక్ దరాసాహెబ్: నాదస్వరం: 11.05 మాధ్యమిక పాఠశాల: 12.05 లక్ష్మీకరంకర్, నిర్మలాదేవి: 1-10 చిత్రతరంగిణి: ఇడిపంతులు, రాజా ఆయిల, సంతంటి కాపురం: 2-10 షేక్ దిలావర్ సాహెబ్: నాదస్వరం: 3.20 చిత్రతరంగిణి: పల్లెబుర్రి దాన, ఆరాధన, జయభేరి: 3.15 రేడియో న్యూస్‌రీల్: 3.30 నెమలులు: 3.35 తరకోజు హనుమంతరావు: 9.30 అఖిలభారత ప్రాంతీయ సంగీతం టాగూర్ గేయాలతో కూర్చిన ప్రత్యేక కార్యక్రమం: 10 00 అఖిలభారత రూపకం: 10.30 ప్రసార సమాప్తి.

జిల్లా రూరల్ హాకీ పోటీలు

మచిలీపట్నం, ఆగస్టు 5

జిల్లా రూరల్ హాకీ టీమును ఈ నెల 17, 18 తేదీలలో గన్నవరంలోని పి. ఎస్. పెయింట్ తోన్స్ స్కూల్‌లో కృష్ణాజిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఎంపిక చేస్తుంది. పాల్గొనదలచిన టీములు అరవాండు యీనెల 17 ఉదయం 8 గంటలలోగా హైస్కూల్ ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలి

పాల్గొనదలచినవాడు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారై మాత్రమే వుండాలి ఈ సంవత్సరం నవంబరు నెలకు 17 సంవత్సరాల వయస్సు మించరాదు. ఎంపికచేయబడిన టీమును రాష్ట్ర ఎంపిక పోటీలకు (అనంతపూరులో) పంపుతారు.

ఇతర వివరాలు శ్రీ ఎమ్ ఏ హెచ్ పుష్పయ్యచౌదరి జాయింట్ సెక్రటరీ, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్, కృష్ణా, ముప్పిచర్ సేడియం, విజయవాడ-10 కి వ్రాసి తెలుసుకోవచ్చును.

శ్రీ పసింపల్లి పద్మనాభ్ తిరుపతి రాజు జూనియర్ కళాశాల తణుకు

1971-73 సంవత్సరం నుండి ఇంటర్ మీడియెట్ మొదటి సంవత్సరము నీ ఇ. సి. మరియు బి. ఇ. సి. కోర్సులలో ప్రారంభించబడును. అప్లికేషను ఫారం, ప్రాస్పెక్టస్ రు. 2/- లు చెల్లించి కాలేజి కమిటి ఆఫీసు నుండి పొందవచ్చును. ఈనెల 15వ తేదీన కాలేజి ప్రారంభోత్సవం జరుగును.

ఈ కాలేజికి ప్రిన్సిపాల్ మరియు పాలిటిక్సు, లెక్చరర్ అర్థశాస్త్రము, ఎకనామిక్సు, హిస్టరీ, కామర్సు, ఇంగ్లీషు, తెలుగు పండితులలో జూనియర్ లెక్చరర్లు కావలసి దరఖాస్తులు 12.8.74 లోగా కోరబడుచున్నవి.

షరా: దరఖాస్తు నమూనా డి. ఇ. ఓ. ఏలూరు వారికి కూడా పంపవలెను.

పసింపల్లి తిరుపతిరాజు,
కరస్పాండెంట్.

ఆల్ ఇండియా పాప్యులారిటీ కంటెస్టు

ఎంట్రీ ఫీ లేదు — తప్పక మీరు బహుమతి గెలవండి

మొత్తం 21 గా నమూనా. చివరి ముగింపు తేదీ 24-8-74 పరిశీలన 26-8-74

20	5	0
3	7	1
8	9	4

మొదటిబహుమతి: పెప్సీకూలర్ లేక అల్సేషన్ కుక్కపిల్ల, 2వ బహుమతి: ఒక పెట్రోమాక్స్ లేక ఆటోమేటిక్ కెమెరా. 3వబహుమతి: (250) రు. 270/- లు విలువగల ఒమెగాజాపాన్ మోడల్ 4 డ్యాండ్ అల్‌వర్డ్ ట్రాన్సిస్టర్.

మీరు చేయవలసినదేమి:

4 నుండి 12 వరకుగల అంకెలను ఒక సాదా కాగితముపై పైన చూపిన కాళీ చతురస్రాలలో ఒక అంకెను ఒకసారిమాత్రమే ఉపయోగించి నింపుగలరు, అక్షరాలను, మూలాలను ఎలుపకూడదు. మొత్తం 24 వచ్చునట్లు పైదానినమూనా ప్రకారం పూర్తిచేయాలి. కంటెస్టు నిబంధనలు: (1) రాదానికి వాదాని. (2) వరణాలు దిద్దుబాట్లు అంగీకరించబడవు. (3) ప్రమోటర్లు నిర్ణయమే వేదవాక్కు. మరియు తప్పనిసరైనవి ఇవి ఈ పోటీకి మ్యాప్తిస్తుంది. (4) మాపీషియన్ సొల్యూషన్‌తో సొల్యూషన్ కలెక్షనెస్ చూపబడును. (5) 1వ బహుమతి మాపీషియన్ సొల్యూషన్‌తో కలెక్షనెస్ చూపబడును. (6) 2వ బహుమతి: పై 2 వరుసలు అక్షరాలా సమానంగా వున్నదానికివ్వబడును. (7) 3వ బహుమతి: (250) ఎంట్రీలలో ఏలైన మలయాళ లేక ఏ అంకెయినా ఎక్కువైనా అపీషియన్ రిజల్టులో సమానంగా వున్నదానికివ్వబడును. (8) గెలుపొందినవాడు పోస్టేజ్, టెక్సెస్, స్టాంపింగ్ ఏ వారే చెల్లించాలి. (9) 3వ బహుమతి పొందినవారు బ్రాన్సిస్టర్ అడిగితే సరాసరి అందంగా చెల్లించాలి. మా నియమనిబంధనలకు లోబడివుంటారని. (10) మీ అడ్రసు మరియు ఎంట్రీ అంకెలను ఇంగ్లీషు లేక హిందీలోనే వ్రాయాలి. (11) పరికరాలు 50 పైసలు పోస్టలు స్టాంపులు పంపండి. ఒక సందర్భంలో ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి

RADHA SALES SYNDICATE
Mauzpur, Seelampur, DELHI-110153.

సులేఖా

కలం స్నేహితుడు మీ కలాన్ని ఎల్లప్పుడూ పూర్తి ప్రవాహంతో ఉంచుతాడు.

ఈ క్రింది వ్రాసిన రంగులలో లభిస్తుంది:
బ్లూ బ్లాక్ ● రాయల్ బ్లూ ● బ్లాక్ రెడ్ ● గ్రీన్.

సులేఖా వర్క్స్ లిమిటెడ్
కలకత్తా ● హైదరాబాద్

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిని మీ పత్తి, మిరప, కూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు. దీనివలన మీరు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
బిజినెస్ అండ్ టెక్నికల్ సర్వీసెస్ డివిజన్
21 రేసిల్ స్ట్రీట్, బొంబాయి 400 001
మద్రాసు, కలకత్తా, అన్నీ నగరాలలో గోదాంలు లభించును.

* మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.

Latest Arrivals

SCIENCE & TECHNOLOGY:

1.	Atlas of Orthopaedic Stomatology	-V. Kurlyandsky	646	25-00
2.	The Structure of Matter	-M. Karapetyants, S. Drakin	334	5-75
3.	Physical Chemistry (Volume - 1 & 2)		—	17-00
4.	An Aid to Solving Problems in Strength of Materials	-I.N. Miroliubov & Others	478	6-50
5.	Foundation Soils and Substructures	-N. Tsytovich & Others	392	7-40
6.	Building Materials and Components	-A. Komar	480	7-90
7.	Electrical Measurements	-V. Popov	310	4-15
8.	Lasers and Their Prospects	-N. Sobolev	247	2-40

ARTS:

1.	Moments of Happiness	138	15-00
2.	We Live in the U S S R		17-00
3.	Ulyanovsk - Lenin's Birthplace		2-65
4.	Above the Clouds		2-50
5.	Kiev (A set of 16 picture post cards)		1-75
6.	Tbilissi		2-65
7.	Kishinev		3-50
8.	Lvov		2-65

AIDS FOR RUSSIAN LANGUAGE STUDIES:

1.	Fables Tales Stories	-L. N. Tolstoi	121	0-80
2.	English - Russian Dictionary and Reference Book of Computer Ferms in Exploration Geophysics	-V.P. Nikolaev, V.B. Tankernik	336	6-70
3.	Modern English - Russian Dictionary of Radio Electronics		448	9-80

Available with All leading Book-Sellers. For further particulars please contact:

VISALAANDHRA PUBLISHING HOUSE, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE, HYDERABAD.

విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, పబ్లిషర్: సి. రామనాథం, ముద్రణ: వ్యవస్థాపక ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1138/57.